


వాళ్లు రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు.. కారణం డబ్బు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



పాపం ఆయన చాలా గొప్పగా చెప్పారు

సంపుటి : 03 సంచిక : 264 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 06-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### భోగాపురం ఎయిర్ పోర్టు పనులు 91.7 శాతం

## పూర్తయినందుకు సంతోషంగా ఉంది

**విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నాం : కేంద్రమంత్రి**

విమానాశ్రయ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

2026 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటన

ఉత్తరాంధ్ర సంస్కృతి ప్రతిబింబించేలా డిజైన్‌లో మార్పులకు సూచన

ప్రపంచస్థాయి ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని జీఎంఆర్, ఎల్&టీలకు ఆదేశం



ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మిగతా 2లో

### టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్



తమిళిగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి గా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పేరును ప్రకటించారు.

తమిళనాడు రాజధాని చెన్నై లోని పార్టీ కార్యాలయంలో జరిగిన 'టీవీకే స్పెషల్ జనరల్ కౌన్సిల్ మీటింగ్ లో ఈ నిర్ణయం తీసుకున్నారు.

తమిళిగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి గా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పేరును ప్రకటించారు. మిగతా 2లో

### లక్షల కోట్లు అప్పు తెచ్చారు..

## రైతుల ఇన్సూరెన్స్ కట్టలేరా?

**'కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేదు.**

కూటమి ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేల తీరుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులకు భరోసా కల్పించే ప్రకటన ప్రభుత్వం నుంచి లేదు. రైతుల ఇన్సూరెన్స్ ప్రభుత్వం కట్టలేదా? అని ప్రశ్నించారు.



కూటమి ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేల తీరుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మిగతా 2లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

## గెలిచేది బీజేపీనే



- జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నికల్లో బీజేపీ తప్పకుండా గెలిచి కింగ్ గా నిలుస్తుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.
- ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పిన దాంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నారు.
- జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మైనారిటీ ఓటర్లు ఎక్కువగా ఉండటం వల్ల ఈ ఉపఎన్నికలు బీజేపీకి కఠినంగా ఉంటాయని చాలా మంది రాజకీయ పండితులు, నెటిజన్లు చెబుతున్నారని, అయినప్పటికీ అక్కడ బీజేపీ అభ్యర్థి గెలవనున్నారని ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నికల్లో బీజేపీ తప్పకుండా గెలిచి కింగ్ గా నిలుస్తుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఈ విషయంలో మిగతా 2లో

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో

## గెలవబోతుంది

**'కేసీఆర్, హరీష్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలి?'**

**కేటీఆర్ అరెస్ట్‌కు అనుమతివ్వాలి..: సీఎం రేవంత్**

**నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తా...**

**గతంలో పీజేఆర్ చనిపోయినప్పుడు కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టారు**

తనను గెంటేశారని కవిత రాష్ట్రమంతా తిరిగి గోడు చెప్పుకుంటోందన్న ముఖ్యమంత్రి

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం.. మీ మధ్య ఒప్పందం లేకుంటే 11లోగా కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు ప్రారంభించాలి

కాళేశ్వరం, ఫార్ములా-ఈ రేస్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను బీజేపీ కాపాడుతోంది

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని ఆ ఇంటి ఆడబిడ్డే చెబుతోంది.. కారు ఢిల్లీకి చేరగానే కమలంగా మారిపోతోంది

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 30 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోతోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఎస్పీఆర్ హిల్స్ నుండి హబీబ్ ఫాతిమా నగర్ వరకు జరిగిన రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

కాళేశ్వరం ప్రాజెక్టు అంశానికి సంబంధించి కేసీఆర్, హరీష్‌రావులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని తెలంగాణ బీజేపీ నేతల్ని టార్గెట్ చేస్తూ వ్యాఖ్యలు చేశారు.

తాము ఈ కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు అవుతుందని, ఇప్పటివరకూ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదన్నారు.

బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందంలో భాగంగానే ఇది జరుగుతుందని సీఎం రేవంత్ ఆరోపించారు.



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం అని ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపిస్తామని చెప్పారని, సీబీఐకి అప్పగించి మూడు నెలలైనా కేసు నమోదు చేయలేదని విమర్శించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 30 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోతోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎస్పీఆర్ హిల్స్ నుండి హబీబ్ ఫాతిమా నగర్ వరకు జరిగిన రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు. మిగతా 2లో

### మంత్రివర్గం మొత్తం దిగి.. జూబ్లీహిల్స్‌ను

## రణరంగంగా మార్చేశారు



- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు.
- సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు.
- ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. పట్టపగలే హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయని మిగతా 2లో

### వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా ఘన విజయం




వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత సంతతి మహిళ గజాలా హష్మి గెలుపు

హైదరాబాద్‌లోని మలక్‌పేటలో జన్మించిన గజాలా హష్మి

అమెరికా రాజకీయాల్లో భారత సంతతికి చెందిన, అందులోనూ హైదరాబాద్ మూలాలున్న మరో మహిళ సత్తా చాటారు. డెమొక్రాట్ పార్టీకి చెందిన గజాలా హష్మి వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికల్లో మిగతా 2లో

### 6.2 తీవ్రతతో భూకంపం.. సునామీ ముప్పు?




ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది

స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

జకార్తా: ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దేశ జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపిన మిగతా 2లో

### ఘోర రైలు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం యోగీ

మీర్జాపూర్ జిల్లాలోని చునార్ రైల్వే స్టేషన్‌లో ఈ రోజు ఘోర రైలు ప్రమాదు చోటు చేసుకుంది.



మీర్జాపూర్ జిల్లాలోని చునార్ రైల్వే స్టేషన్‌లో ఈ రోజు ఘోర రైలు ప్రమాదు చోటు చేసుకుంది. కార్తిక పౌర్ణమి సందర్భంగా రైల్వే స్టేషన్ కు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రయాణికులు, మిగతా 2లో

### ఆదుకోవాల్సింది పోయి..

## వీళ్లా ప్రభుత్వాన్ని నడిపేదీ?



- చంద్రబాబు ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి మండిపడ్డారు.
- లోకేష్ 4 గంటల్లో 4వేల దరఖాస్తులు తీసుకున్నారని ఎల్లోమీడియా రాసింది.
- పబ్లిసిటీ కోసం తప్ప ప్రజలు నమ్ముతారో లేదో తెలుసుకోరా? అని దుయ్యబట్టారు.

చంద్రబాబు ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిగతా 2లో

### భవిష్యత్‌పైనే నా దృష్టి..

## టెక్నాలజీయే మన శక్తి

**జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్**

**విజన్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు**

**భవిష్యత్ తరాల కోసమే మా ప్రణాళికలన్న ఏపీ సీఎం**

గత అనుభవమే భవిష్యత్తుకు మార్గదర్శి

మొంథా తుపాను సమయంలో టెక్నాలజీ వాడి నష్టాన్ని తగ్గించామని వెల్లడి

"మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా దూరదృష్టితో ప్రణాళికలు రచించడం, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి టెక్నాలజీని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించుకోవడమే సుపరిపాలన లక్ష్యం.

భవిష్యత్ తరాలకు సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని అందించడమే మా కర్తవ్యం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు.


టెక్నాలజీని కేవలం అభివృద్ధి కోసమే కాకుండా, ప్రజలకు సేవలను మరింత చేరువ చేయడానికి, వారిని ఆపదల నుంచి కాపాడటానికి వినియోగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

"ఇటీవల రాష్ట్రాన్ని తాకిన 'మొంథా' తుపాను సమయంలో టెక్నాలజీ ఆధారిత రియల్-టైమ్ గవర్నెన్స్ ద్వారా కచ్చితమైన అంచనాలు వేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునం వ్యవస్థీకరణ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం సమావేశమైంది.

"మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా దూరదృష్టితో ప్రణాళికలు రచించడం, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి టెక్నాలజీని ఒక శక్తివంతమైన మిగతా 2లో



మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది.

### ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో

## పెట్టుబడులను ఆకర్షించాలి




- ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో ఏపీకీ పెట్టుబడులను ఆకర్షించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.
- వివిధ దేశాల్లో కీలక స్థానాల్లో పని చేస్తున్న ఎన్ఆర్ఐలతో ఓ క్లబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మిగతా 2లో

## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా ఘన విజయం

ఘన విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన పోరులో ఆమె రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై గెలుపొందారు. ఈ విజయంతో గజాలా గతంలో ప్రాతినిధ్యం వహించిన 15వ సెనెటోరియల్ డిస్ట్రిక్ట్ స్థానానికి ఇప్పుడు ప్రత్యేక ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. 2019లో రాజకీయాల్లోకి ప్రవేశించిన గజాలా హష్మి, అనూహ్య రీతిలో రిపబ్లికన్ల అధీనంలో ఉన్న స్టేట్ సెనేట్ సీటును గెలుచుకుని సంచలనం సృష్టించారు. వర్జీనియా సెనేట్‌కు ఎన్నికైన తొలి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్‌గా ఆమె చరిత్ర సృష్టించారు.

## 6.2 తీవ్రతతో భూకంపం.. సునామీ ముప్పు?

వివరాల ప్రకారం ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 6.2 గా నమోదైంది. ఈ భూకంపం తర్వాత సునామీ ప్రమాదం పొంచి ఉందని తొలుత భయపడినప్పటికీ, అటువంటిదేమీ లేదని ఏజెన్సీ నిర్ధారించింది. ప్రస్తుతానికి ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది.సులవేసిలోని కొన్ని ప్రాంతాలను భూకంపం కుదిపేసింది. ప్రజలు భయంతో ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. ప్రకంపనలు తీవ్రంగా ఉండి, కొన్ని సెకన్ల పాటు కొనసాగాయి. పరిస్థితిని అంచనా వేయడానికి అత్యవసర ప్రతిస్పందన బృందాలు ఉపక్రమించాయి. ఆసియా, ఆస్ట్రేలియన్ ఖండాల మధ్య, పసిఫిక్ మహాసముద్రం అంచున ఇండోనేషియా ఉంది. ఇది ప్రపంచంలోని 90 శాతం భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలలో 75 శాతం సంభవించే ప్రాంతంగా నిలిచింది. దేశ ప్రజలు తరచూ భూకంపాలు, సునామీల ప్రభావాలకు గురవుతుంటారు.

## ఘోర రైలు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం యోగీ

ఒకటో ప్లాట్ ఫామ్ నుంచి నాలుగో ప్లాట్ ఫామ్ వెళ్లేందుకు పట్టాలపై దిగారు.పట్టాలు దాటుతుండగా.. నేతాజీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులపై నుంచి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో మొత్తం ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉదయం జరిగిన ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగు మృతుల కుటుంబాలకు సీఎం సంతాపం తెలిపారు. అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని సిఎం యోగి ఆదేశించారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి సరైన చికిత్స అందించాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

## మంత్రివర్గం మొత్తం దిగి..
## జూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారు

ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో చిన్న అవాంఛనీయ ఘటన జరగలేదని తెలిపారు. హైదరాబాద్‌లో బతుకుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాదీయులే అని.. వాళ్ల కాలికి ముళ్లు గుచ్చుకుంటే.. నా పంటితో తీస్తానని కేసీఆర్ సీఎం హోదాలో అన్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతలు కఠినంగా అమలుచేశారని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం విస్తరించిందని అన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామిక రంగం, రియల్ ఎస్టేట్ రంగం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో పెట్టుబడులకు తెలంగాణ గేట్‌వే ఆఫ్ ఇండియాగా ఉంటే.. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ గన్ కల్చర్‌కు అడ్డగా మారిందని బాల్క సుమన్ విమర్శించారు.జూబ్లీహిల్స్ అనేది సంగమం లాంటి నియోజకవర్గమని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన ఎలా ఉందో ఆలోచించుకోవాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేది బీజేపీనే

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పిన దాంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో స్పందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మైనారిటీ ఓటర్లు ఎక్కువగా ఉండటం వల్ల ఈ ఉపఎన్నికలు బీజేపీకి కఠినంగా ఉంటాయని చాలా మంది రాజకీయ పండితులు, నెటిజన్లు చెబుతున్నారని, అయినప్పటికీ అక్కడ బీజేపీ అభ్యర్థి గెలవనున్నారని ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ లో మైనారిటీ ఓటర్ల ప్రభావం బీజేపీ గెలుపును ఆపలేదని ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 42 శాతం కంటే ఎక్కువ మైనారిటీ ఓటర్లు ఉన్నప్పటికీ, మేము అక్కడ 15 వేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో నిర్ణయాత్మక విజయం సాధించామన్న విషయాన్ని రాజకీయ పండితులు, నెటిజన్ లు మర్చిపోవద్దన్నారు. 42 శాతానికన్నా ఎక్కువగా మైనారిటీ ఓటర్లు ఉన్న నిజామాబాద్ లోనే భారీ విజయం సాధించిన బీజేపీకి, దాదాపు 30 శాతం జనాభా ఉన్న జూబ్లీహిల్స్‌లో గెలవడం పార్టీకి సులభమైన పనేనని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి ధర్మపురి అరవింద్ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదుకోవాల్సింది పోయి..
## వీళ్లా ప్రభుత్వాన్ని నడిపేదీ?

సతీష్‌రెడ్డి మండిపడ్డారు. లోకేష్ 4 గంటల్లో 4వేల దరఖాస్తులు తీసుకున్నారని ఎల్లోమీడియా రాసింది. పబ్లిసిటీ కోసం తప్ప ప్రజలు నమ్ముతారో లేదో తెలుసుకోరా? అని దుయ్యబట్టారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పెన్షన్ల విషయంలోనూ దారుణంగా మోసం చేశారు. 5 లక్షల మంది పెన్షన్ దారులను తగ్గించారు. కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇప్పటికీ ఇవ్వలేదు" అంటూ నిలదీశారు."రైతులపై తుపాను దెబ్బ కొడితే వారిని ఆదుకోవాల్సిందిపోయి గాలికి వదిలేశారు. చంద్రబాబు లండన్, లోకేష్ క్రికెట్ చూడటానికి వెళ్లారు. వీళ్లా ప్రభుత్వాన్ని నడిపేదీ?. గూగుల్ సెంటర్ వల్ల లక్షా 80 ఉద్యోగాలు వస్తాయని పబ్లిసిటీ ఇస్తున్నారు. నిజానికి పదివేల ఉద్యోగాలైనా తెప్పించగలరా?. ఆరోగ్యశ్రీ లేక జనం అల్లాడిపోతుంటే పట్టించుకోరా?. ఏ ఆస్పత్రిలోనూ ఆరోగ్యశ్రీ అమలు కావటం లేదు. రాష్ట్రంలో రైతులు బతకటమే కష్టం అన్నట్టుగా మారింది. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు టమోట, మామిడి, ఉల్లి పంటలను రోడ్డు మీద కాలువల్లో పడేసే దుస్థితి నెలకొంది.అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. సమస్యలతో జనం ఉంటే చంద్రబాబు లండన్‌లో విహరిస్తారా?. లులూ మాల్ పేరుతో వందల కోట్ల విలువైన భూమిని ధారాదత్తం చేస్తారా?. అందులో పెద్ద స్కాం ఉందన్న సంగతి సాధారణ ప్రజలకు కూడా తెలుసు. వైఎస్ జగన్ 18 సార్లు ప్రెస్‌మీట్ పెట్టి ప్రశ్నిస్తే ఒక్క దానికీ సమాధానం చెప్పలేదు. ఆదినారాయణరెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్క జడ్పీటీసీ అయినా గెలవగలరా?. జగన్ సీటు ఇస్తే గెలిచి తర్వాత పార్టీ మారిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి ఇప్పుడు జగన్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా?

## ఎన్‌ఆర్ఐల భాగస్వామ్యంతో పెట్టుబడులను ఆకర్షించాలి

ఎన్‌ఆర్ఐల భాగస్వామ్యంతో ఏపీకీ పెట్టుబడులను ఆకర్షించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.వివిధ దేశాల్లో కీలక స్థానాల్లో పని చేస్తున్న ఎన్‌ఆర్ఐలతో ఓ క్లబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వారికి వివరించాలన్నారు. వారి ద్వారా పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.విదేశాల్లో స్థిరపడిన పారిశ్రామిక వేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. పారిశ్రామిక విధానాన్ని వారికి అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ కార్యక్రమాలను వారికి వివరిస్తూ, పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను ఎన్నారై క్లబ్ ద్వారా నిర్వహించాలని మంత్రి సూచించారు. విదేశీ సంస్థలలో కీలక స్థానాలలో పనిచేసే ముఖ్య కార్యనిర్వహణాధికారులు, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్లు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్లను ఈ క్లబ్ లో భాగస్వాములను చేయాలని తెలిపారు.

## వాళ్లు రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు.. కారణం డబ్బు

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజకీయాలు భ్రష్టు పట్టాయని అన్నారు.చాలా కాస్ట్లీగా మారిపోయాయని చెప్పారు. ఆసక్తి, నాయకత్వ లక్షణాలు ఉన్నా.. డబ్బులు లేక రాజకీయాల్లోకి రాలేక ఎంతో మంది ఊర్లలోనేమిగిలిపోతున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.బిజీ జీవితంలో పుస్తకాలు చదవడం చాలా మంది మానేస్తున్నారని పేర్కొన్నారు. నేటి తరం వారికి పుస్తకాలు చదవడం వల్ల కలిగే లాభాలను వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఫోన్‌కు అలవాటు పడకుండా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు పరిమితమైన పుస్తక ప్రదర్శనలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## పాపం ఆయన చాలా గొప్పగా చెప్పారు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సెటైర్లు వేశారు.పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షులపై పవన్ చేసిన కామెంట్స్‌పై ఆయన వ్యంగాస్త్రాలు చేశారు. పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షులకు శాశ్వత నివాసం కల్పించాలని డిప్యూటి సీఎం మాటలు అభినందనీయమన్నారు. తమ పేరులోనే పవనం, కళ్యాణం రెండు ఉన్నాయన్నారు. సైబీరియా నుంచి వందల ఏళ్ల నుంచి వలస వస్తున్నాయని..వందల కిలోమీటర్లు దూరం ప్రయాణించే పులస చేపల్ని కూడా గోదావరిలో ఉండేట్లుగా శాశ్వత నివాసం కల్పించాలని కోరుతున్నామన్నారు.ఏప్రిల్, మే నెలల్లో శీతల వాతావరణంపవన్ ఆధీనంలో ఉంచుకుని రాష్ట్రంలో చల్లదనం శాశ్వతంగా ఉంచాలని కోరుతున్నామన్నారు. సనాతన ధర్మపరిరక్షకా తమరు ఇంకా ఎన్నో చేయాలని, ప్రమాదాలు జరగకుండా రోడ్లు, దేవాలయాల్లో ప్రమాదాలు జరగకుండా, మద్యం మత్తులో అనర్థాలు జరగకుండా చూడాలన్నారు. గాల్లో పక్షుల్ని, నీటిలో చేపల్ని తమరు ఆధీనంలో ఉంచుకోవాలనుకోవడం అభినందిస్తున్నానని చెప్పారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది

ఈ సందర్భంగా మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.మాగంటి గోపీనాథ్ మరణించారని, ఆయన భార్యను ఇప్పుడు బరిలోకి దింపి గెలిపించాలని బీఆర్ఎస్ కోరుతోందని, అయితే గతంలో పీజేఆర్ మరణించినప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో కేసీఆర్ పోటీకి నిలబెట్టారని గుర్తు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే వచ్చే ప్రతి ఉప ఎన్నికలోనూ కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టారని విమర్శించారు.కేటీఆర్‌కు ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. సొంత ఇంటి నుంచి తనను గెంటేశారని కవిత రాష్ట్రమంతా తిరుగుతూ తన గోడు వెళ్లబోసుకుంటున్నారని ముఖ్యమంత్రి అన్నారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని కేటీఆర్ ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా అని నిలదీశారు. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 14,159 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ గెలిస్తే ప్రస్తుతం అందుతున్న పథకాలు కూడా ఆగిపోతాయని హెచ్చరించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం అని ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపిస్తామని చెప్పారని, సీబీఐకి అప్పగించి మూడు నెలలైనా కేసు నమోదు చేయలేదని విమర్శించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి కోరితే స్పందన లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశానికి సంబంధించి కేసీఆర్, హరీష్‌రావులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని తెలంగాణ బీజేపీ నేతల్ని టార్గెట్ చేస్తూ వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 11లోపు కేసీఆర్, హరీష్‌లను అరెస్ట్‌చేయాలని డిమాండ్ చేశారు.తాము ఈ కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు అవుతుందని, ఇప్పటివరకూ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందంలో భాగంగానే ఇది జరుగుతుందని సీఎం రేవంత్ ఆరోపించారు. ఈ-రేస్ కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.మరొకవైపు బీజేపీ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్‌టడ్డి మాట్లాడుతూ.. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది చీకటి ఒప్పందమని విమర్శించారు.మరొకవైపు కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. హైడ్రా పేరుతో ఇళ్లు కూలగొడుతుందని ధ్వజమెత్తారు.బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం లేకపోతే ఈ నెల 11వ తేదీలోగా కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేసేందుకు గవర్నర్‌తో అనుమతి ఇప్పించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. లోపాయికారీ ఒప్పందం కారణంగానే కాళేశ్వరం, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని షేక్‌పేట, రహమత్‌నగర్‌లలో రేవంత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించి కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు. 'రాబోయే రోజుల్లో బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుంది. ఇది నేను అంటున్న మాట కాదు. వాళ్ల ఆడబిడ్డ చెబుతున్న మాటే. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించినప్పుడల్లా కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని, కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తండ్రీ కొడుకులను జైలుకు పంపిస్తామని పదేపదే చెప్పారు. తీరా కాళేశ్వరంపై దర్యాప్తు చేయాలని కేసును మేము సీబీఐకి అప్పగిస్తే.. మూడు నెలలైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోరితే రెండు నెలలైనా స్పందన లేదు. బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధమని దీనితోనే తేలిపోతుంది'అని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆ తర్వాత కమలం గుర్తుగా రూపాంతరం చేందుతుందని, కారు ఢిల్లీకి చేరగానే కమలంగా మారుపోతుందని సీఎం రేవంత్ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని ఆరోపించారు. కేంద్రంలో మోదీ ప్రతి నిర్ణయానికి కేసీఆర్ వత్తాసు పలికి మద్దతు ఇచ్చారని తెలిపారు. 'కారు స్టీరింగ్ మోదీ చేతిలో ఉంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం బీజేపీకి బీఆర్ఎస్ సహకరించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బీజేపీ పరోక్షంగా మద్దతు ఇస్తోంది. ఇక్కడ బీజేపీకి డిపాజిట్ దక్కదు. బీఆర్ఎస్ నేతలు సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు.

# భవిష్యత్‌పైనే నా దృష్టి.. టెక్నాలజీయే మన శక్తి

సాధనంగా ఉపయోగిం చుకోవడమే సుపరిపాలన లక్ష్యం. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని అందించడమే మా కర్తవ్యం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐవోడీ) పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన, తన ప్రభుత్వ విజన్‌ను, భవిష్యత్ కార్యాచరణను ఆవిష్కరించారు. 1990లలో ఐటీ రంగం భవిష్యత్తుపై అనేక సందేహాలున్నప్పటికీ, హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు బిల్ గేట్స్‌ను ఒప్పించగలిగానని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆనాడు వేసిన బీజాలే ఈనాడు ప్రపంచ ఐటీ రంగంలో తెలుగువారిని కీలక స్థానంలో నిలబెట్టాయి. ఆ దూరదృష్టితోనే నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాధాన్యాన్ని గుర్తించాం. దీని ఫలితంగానే, అమెరికా బయట గూగుల్ తన అతిపెద్ద ఏఐ కేంద్రాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది" అని ఆయన వివరించారు. భౌగోళిక రాజకీయ మార్పులు, వాతావరణ సంక్షోభం వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే పక్కా ప్రణాళిక, విజన్ తప్పనిసరని ఆయన స్పష్టం చేశారు.టెక్నాలజీని కేవలం అభివృద్ధి కోసమే కాకుండా, ప్రజలకు సేవలను మరింత చేరువ చేయడానికి, వారిని ఆపదల నుంచి కాపాడటానికి వినియోగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ఇటీవల రాష్ట్రాన్ని తాకిన 'మొంథా' తుపాను సమయంలో టెక్నాలజీ ఆధారిత రియల్-టైమ్ గవర్నెన్స్ ద్వారా కచ్చితమైన అంచనాలు వేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. పాలనలో పారదర్శకత పెంచేందుకు, ప్రజలకు సేవలను సులభతరం చేసేందుకు 700కు పైగా సేవలను నేరుగా వాట్సాప్ ద్వారానే అందిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల ఫలితంగానే కేవలం ఏడాది కాలంలోనే ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వెల్లడించారు. భారత్-యూకే మధ్య వాణిజ్య బంధం బలపడుతోందని, ఇది ఇరు దేశాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్ తన 100వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసం నాకుంది" అని ఆయన అన్నారు.వాతావరణ మార్పులు ప్రపంచానికి అతిపెద్ద సవాలని, 'వసుధైక కుటుంబం' స్ఫూర్తితో దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేసి భవిష్యత్ తరాలకు మంచి ప్రపంచాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, పురస్కారాలు అందుకున్న తన సతీమణి నారా భువనేశ్వరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ఫై స్పెషల్ ఫోకస్ పెట్టింది. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది.మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

## భోగాపురం ఎయిర్ పోర్టు పనులు 91.7 శాతం పూర్తయినందుకు సంతోషంగా ఉంది

ఈ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 91.7 శాతం పనులు పూర్తయ్యాయని, 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని పూర్తి చేసి దేశానికి అంకితం చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి కీలక నిర్మాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానాశ్రయ డిజైన్‌లో ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక వైభవం, ప్రత్యేకత ప్రతిబింబించేలా మార్పులు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన జీఎంఆర్, ఎల్%డ%టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల దార్శనిక నాయకత్వంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే, ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, పర్యాటక రంగాలకు ఒక ప్రధాన చోదక శక్తిగా మారుతుందని ఆయన అన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు, జిల్లా అధికారులు, జీఎంఆర్, ఎల్అండ్‌టీ సంస్థల అధికారులు పాల్గొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో శ్రీకాకుళాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు.శ్రీకాకుళంలోని మహిళా జూనియర్ కళాశాలలో ఇటీవల నూతనంగా 5 తరగతి గదులను నిర్మించారు. గదుల ప్రారంభోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ కలిసి తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ అభివృద్ధిలో నూతన గదుల ప్రారంభం ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. ప్రతి విద్యార్థికి మెరుగైన మౌలిక వసతులు, అవకాశాలు కల్పించడంతో పాటు కళాశాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో శ్రీకాకుళంను విద్యా కేంద్రంగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. గదుల నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సహకారం అందించిన ఎస్‌పీసీఎల్ సంస్థకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తాజాగా మరోసారి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.గతేడాది జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ గెలవబోతోందని అన్ని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి. అయినప్పటికీ ఫలితాలు తారుమారు అయ్యాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ లోనూ కాంగ్రెస్?కే హెడ్జ్ కనిపించినప్పటికీ కేవలం 22,779 ఓట్ల తేడాతో హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. ఓట్ల దొంగలను సీఈసీ కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. వాళ ఢిల్లీలో ఓట్ చోరీపై ఫైల్స్ పేరుతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు.

బ్రెజిల్ మోడల్‌కు హర్యానాలో 22 ఓట్లు:

హర్యానా ఫలితాలను చూసి తాను షాక్‌కు గురయ్యానని.. ఈ ఫలితాలపై నా టీమ్ చేసిన అనాలసిస్‌లో షాకింగ్ అంశాలు గుర్తించామని రాహుల్ గాంధీ చెప్పారు. హర్యానాలో ఒక యువతికి 10 బూత్ లలో 22 ఓట్లు ఉన్నాయని ఆమె బ్రెజిల్?కు చెందిన మోడల్ గా గుర్తించామన్నారు. మహిళ ఫోటో ఒకటే ఉంది కానీ పేర్లు, వయస్సు, జెండర్ వేరుగా ఉందన్నారు. సీమా, స్వీటీ, సరస్వతి.. ఇలా వివిధ పేర్లతో ఒకే యువతికి ఓట్లు ఉన్నాయని ఆ పేరుతో 22 చోట్ల ఓట్లు పడ్డాయన్నారు. ఒక నియోజకవర్గంలో ఒకే ఫోటోతో 100 ఓట్లు ఉన్నాయని ఆమె వంద చోట్ల ఓటు వేసిందన్నారు. ఒకే ఇంట్లో 500 ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఈ ఎగ్జిట్ పోల్స్ అన్ని బీజేపీకి వ్యతిరేకంగా అంచనాలు వేస్తుంటే కౌంటింగ్?కు ముందు హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ మాత్రం మా వద్ద వ్యవస్థ ఉందని మా గెలుపుపై ఎలాంటి చింత పెట్టుకోకండి అని మీడియాతో చెప్పిన వీడియోను ఈ సందర్భంగా రాహుల్ ప్రదర్శించారు.రాష్ట్రస్థాయిలో ఓట్ చోరీ జరిగిందని కొందరి ఓట్లను కావాలనే జోడిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. పోలైన పోస్టల్ ఓట్లకు, ఫలితాలకు తేడా ఉందన్నారు. హర్యానాలో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని హర్యానాలో 12.5 శాతం ఓట్లు నకిలీవన్నారు. ఇక్కడ బీజేపీకి 48 సీట్లు, కాంగ్రెస్ కు 37 సీట్లు వచ్చాయన్నారు. హర్యాణాలో 5 లక్షలకు పైగా డూప్లికేట్ ఓటర్లు, తప్పుడు చిరునామాలతో 93 వేలకు పైగా ఓట్లు ఉన్నాయన్నారు. నకిలీ ఫోటలతో అనేక మంది ఓటర్లను జాబితాలో చేర్చారన్నారు.

# లక్షల కోట్లు అప్పు తెచ్చారు.. రైతుల ఇన్సూరెన్స్ కట్టలేరా?

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు భరోసా కల్పించే ప్రకటన ప్రభుత్వం నుంచి లేదు. రైతుల ఇన్సూరెన్స్ ప్రభుత్వం కట్టలేదా? అని ప్రశ్నించారు. కాశీబుగ్గ ఘటనపై ప్రభుత్వానికి బాధ్యత లేదా?. చంద్రబాబుకు ?ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో ఏడాలో కూడా అర్థం కావడం లేదంటూ కామెంట్స్ చేశారు.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేదు. ప్రకృతి విపత్తు జరిగినప్పుడు ప్రభుత్వ విధానం బాధాకరంగా ఉంది. తుపాను పంట నష్టంపై కూడా ప్రభుత్వానికి స్పష్టత లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నాం. గిట్టుబాట ధర, సబ్సిడీ ఇచ్చాం. అది మా ప్రభుత్వ విధానం. ఇప్పుడు పంట ఇన్సూరెన్స్ రైతే కట్టాలనే నిబంధన తీసుకొచ్చారు. అన్ని రకాల పంటల రైతులు నష్టపోయారు. సీఎం, మంత్రులు మాటలు చెప్తున్నారు.. చేతల్లో ఎక్కడా కనిపించడం లేదు. ఇప్పటి వరకూ పంట నష్టంపై ప్రకటన చేయలేదు.రైతులకు భరోసా కల్పించే ప్రకటన ప్రభుత్వం నుంచి లేదు. రైతుల ఇన్సూరెన్స్ ప్రభుత్వం కట్టలేదా?. రెండు లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చారు కదా?. రైతులు కూటమి ప్రభుత్వానికి అవసరం లేదు. రైతులకు వైఎస్సార్, జగన్ హయాంలో మంచి జరిగింది. రైతులకు మంచి చేయడం మానేసి విమర్శలు చేస్తే ఎలా?. జగన్ రైతుల దగ్గరకు వెళ్లారు.. సమస్యలు తెలుసుకున్నారు. ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో ఏడవాలో కూడా అర్థం కావడం లేదు. ఈ 18 నెలల కాలంలో ఏ జిల్లాకు రైతులకు ఎంత మేలు చేశారో ప్రభుత్వం ప్రకటించాలి. ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ వివరాలు వెల్లడించండి. ఈ ప్రభుత్వం రైతులపట్ల అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నా.. ఆక్షేపన చేస్తున్నా. రైతుల ఇన్సూరెన్స్ ప్రభుత్వం కట్టాలనేది మా విధానం. కూటమి విధానం రైతులే ఇన్సూరెన్స్ కట్టుకోవాలి. వ్యవసాయం, విద్య, వైద్యం మాకు ప్రధానం. ఏ వర్గానికి ఏమీ వద్దు అనేది కూటమి విధానం. వైద్య విద్యను అమ్మేస్తామనడం కరెక్ట్ కాదు. విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత.కాశీబుగ్గపై బాధ్యత లేదా?కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట జరిగితే అది ప్రైవేట్ ఆలయం అంటున్నారు.. ఇవేం మాటలు. ఎక్కడైనా జనం ఎక్కువగా ఉంటే ప్రభుత్వానికి బాధ్యత లేదా?. ఎక్కువ మంది భక్తులు వస్తారని ప్రభుత్వానికి అంచనా.. బాధ్యత లేదా?. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఇలాంటి ఘటనలు జరుగుతాయి. సీఎం అంటే అందరికీ ముఖ్యమంత్రే. తిరుపతి, సింహాచలం ఘటన నుంచి ప్రభుత్వం ఏం నేర్చుకుంది?. ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పండి. రైతులు, వైద్యం, విద్య, భక్తులు ఏ అంశంలో కూడా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.కూటమి ప్రభుత్వ పాలన వలన ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. ప్రజల సమస్యలు తెలుసుకోడానికి పెద్ద జ్ఞానం అవసరం లేదు. కళ్లతో చూసి పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది. ఏదైనా జరిగితే వైఎస్సార్‌సీపీ వాళ్లని ఎలా ఇరికించాలా అని ప్రభుత్వం పని చేస్తుంది. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కాశీబుగ్గ ఘటనకు కారణాలు ఏమిటి? ఎవరు బాధ్యులు ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ నేతలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?. లేదా టీడీపీ నేత జయచంద్రా రెడ్డికి సంబంధం లేదని చెప్పండి. నన్ను అడిగితే జోగి రమేష్‌కు సంబంధం లేదని చెప్తా?. ఎప్పుడు ప్రజా సమస్యలు.. ప్రభుత్వ వైఫల్యం బయటపడినా ఏదో ఒక డైవర్షన్ తీసుకొస్తారు.. గతంలో డ్రగ్స్ కేసులో టీడీపీ వాళ్లను ఎందుకు వదిలేశారు. టీడీపీ ఎంపీ మనిషి డ్రగ్స్ కేసులో ఉంటే ఎందుకు వదిలేశారు?. డ్రగ్స్ అంశంలో గతంలో సీబీఐకి లేఖ రాశాను. భోగాపురం విమానాశ్రయానికి మేమే ల్యాండ్ పూలింగ్ చేసాం. శంకుస్థాపన చేసిన రోజే మొదటి ఫ్లైట్ రాక కోసం టార్గెట్ పెట్టుకున్నాం. కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడితే భోగాపురం ఎయిర్‌పోర్టుకు వెళ్తున్నారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీకి ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధం లేదు. మీరు చేయాల్సింది అది కాదు. ఎయిర్ పోర్టుకు అప్రోచ్ రోడ్స్ తేవాలి. చుట్టుపక్కల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి' అని హితవు పలికారు.

# టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్

తమిళనాడు రాజధాని చెన్నై లోని పార్టీ కార్యాలయంలో జరిగిన 'టీవీకే స్పెషల్ జనరల్ కౌన్సిల్ మీటింగ్ లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తీర్మానం కూడా చేశారు.టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది. కాగా తమిళనాడులో గత కొన్ని దశాబ్దాలుగా ప్రాంతీయ పార్టీలదే హవా నడుస్తోంది. ముఖ్యంగా అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీల మధ్యనే తరచూ అధికారం చేతులు మారుతూ వస్తున్నది. జాతీయస్థాయిలో ప్రధాన పార్టీలుగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్‌లకు తమిళనాడులో పెద్ద ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో విజయ్ సొంతంగా పార్టీ పెట్టి.. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆ పార్టీ చీఫ్, ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్‌ను అధికారికంగా ప్రకటించింది.ఈ మేరకు చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఉపాధ్యక్షుడు బుస్సీ ఆనంద్ మాట్లాడుతూ.. తమ నాయకుడు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని అన్నారు. ఆయన నేతృత్వంలోనే టీవీకే పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పార్టీ జనరల్ సెక్రటరీ ఎన్.ఆనంద్, ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. కాగా విజయ్ గతేడాది ఫిబ్రవరిలో టీవీకే పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. 2026 ఎన్నికల్లో అన్ని 234 స్థానాల్లోనూ పోటీ చేయనున్నట్లుగా ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా టీవీకే బలమైన శక్తిగా ఎదగనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.చెన్నైలో తమిళగ వెట్రీ కజగం (టీవీకే) పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదట కరూర్ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 41 మందికి టీవీకే పార్టీ సంతాప తీర్మానం ప్రకటించింది.అలాగే పలు కీలక తీర్మానాలను ఆమోదించింది. ఇందులో మహిళల భద్రత కోసం శాంతిభద్రతలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైనందుకు డీఎంకే ప్రభుత్వాన్ని రెండవ తీర్మానం ద్వారా ఖండించింది. శ్రీలంక నావికాదళం మత్స్యకారులను ఖండిస్తూ.. అరెస్టు చేయడాన్ని మూడవ తీర్మానం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%)లో జరిగిన అవకతవకలను నాల్గవ తీర్మానం ద్వారా ఖండించిందిఅలాగే ఐదవ తీర్మానంలో డెల్టా జిల్లాల ప్రజల నుంచి సకాలంలో వరిని సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విఫలమైందని విమర్శలు, 6వ తీర్మానం- రాబోయే ఈశాన్య రుతుపవనాల దృష్ట్యా, వర్షపు నీటి కోసం అన్ని డ్రైనేజీ పనులను వెంటనే మరమ్మతులు చేసి పూర్తి చేయాలని డిమాండ్. అలాగే చెన్నైతో సహా తమిళనాడులోని అన్ని ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు అమలు చేయాలి.

## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ డైరెక్టర్లుగా యర్రంశెట్టి ఏసుబాబు, పెనుమర్తి భాస్కరరావు

ఈనెల 7వ తేదీ జగంపేట కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారోత్సవం



**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ డైరెక్టర్లుగా గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన బీసీ పెరిక కులానికి చెందిన యర్రంశెట్టి ఏసుబాబును, గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి కమ్మ కులానికి చెందిన పెనుమర్తి భాస్కరరావును ప్రభుత్వం నియమించింది. నవంబర్ 7వ తేదీ జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నారు. సీనియర్ టిడిపి నేతలకు ఆత్మ కమిటీలో చోటు లభించడంతో పలువురు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గ సంబంధించిన ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభకుకృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

## జంబూపట్నం అగ్ని ప్రమాద బాధితులకు కంబాల శ్రీనివాసరావు చేయూత ౨ పదివేల రూపాయల ఆర్థిక సహాయం




**గోకవరం, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడం మానవతా విలువల పరాకాష్ఠ అని మరోసారి నిరూపించారు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలో గత బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ఆయన హృదయపూర్వక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కొడిప్రోలు శ్రీనివాసరావు, మంగ దంపతులు చిన్న హోటల్ నడిపి జీవనం సాగిస్తున్నారు. అయితే దురదృష్టవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇంటి పెంకుటిల్లు పూర్తిగా ధ్వంసమైపోగా, కుటుంబ ఆస్తి అంతా మంటల్లో ఆవిరైపోయింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు తాను గ్రామంలో లేనప్పటికీ తక్షణమే స్పందించి, బాధితులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ మొత్తాన్ని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్నదొర, నాగ రమేష్, ప్రగాఢ ప్రభ లు కలిసి బాధితుల వద్దకు వెళ్లి అందజేశారు. బాధితులను పరామర్శించిన వారు, "మేము ఎల్లప్పుడూ మీతో ఉంటాం, ధైర్యంగా ఉండండి" అంటూ వారిని ఆత్మవిశ్వాసంతో నింపారు. గ్రామస్థులు కంబాల శ్రీనివాసరావు ఉదారతను కొనియాడుతూ, ఆయన మానవతా దృక్పథానికి అభినందనలు తెలిపారు.

## చెంచులను ఆదుకోవాలంటూ లోకేష్ కి వినతి పత్రం అందించిన బొజ్జ అంకారావు



**పుల్లల చెరువు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం మంగళగిరి లో ప్రారంభించిన ప్రజా దర్బార్ యందు రాష్ట్ర ఐటి విద్య శాఖ మంత్రి వర్యులు బినారా. లోకేష్ ను కమ్యూనిటీ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు .బొజ్జ. అంకారావు మర్యాదపూర్వకంగా కలిసి మొ%శీ%త తుఫాన్ వర్షం ప్రభావం వల్ల నష్టం పోయిన చెంచు ప్రజలను ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చిన బొజ్జ. అంకారావు చెంచు కమ్యూనిటీ డెవలప్మెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు.. మూడు జిల్లా. ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లా లోనే మొ%శీ%త తుఫాన్ వర్షం కారణం గా చెంచు గూడెం ల లో నివాసం ఉంటున నిరుపేద చెంచు కుటుంబాలకు చెందిన పంటపొలాలు , ఇల్లు ,పూర్తి గా నీటి లో మునిగి నష్టం జరిగింది. మరియు చెంచు గూడెం లకు వెళ్లే రహదారులు పూర్తి గా దెబ్బ తిన్నాయి. అందువలన ప్రభుత్వం ద్వారా మా చెంచు గిరిజన ప్రజలను ఆదుకోవాలని వినతి పత్రం ద్వారా మంత్రి వర్యులు నారా. లోకేష్ కు వివరించడం జరిగింది... మంత్రి వర్యులు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం పరంగా అన్ని విధలాగా మీకు దక్కాల్సిన సదుపాయాలన్నీ దొరుకుతాయని మీ అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది అని ఆయనకి.హామీ ఇవ్వండి జరిగింది.

## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ డైరెక్టర్లుగా వైభోగుల కొండబాబు యాదవ్, తిరుమలరాజు మురళి రాజు

ఈనెల 7వ తేదీ జగంపేట కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారోత్సవం



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ డైరెక్టర్లుగా జగ్గంపేట మండలం జగ్గంపేట కు చెందిన బీసీ యాదవ కులానికి చెందిన వైభోగుల కొండబాబు యాదవ్ ను, జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామానికి చెందిన క్షత్రియ కులానికి చెందిన తిరుమల రాజు మురళి రాజును ప్రభుత్వం నియమించింది. నవంబర్ 7వ తేదీ జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నారు. యువ నేతలకు ఆత్మ కమిటీలో చోటు లభించడంతో పలువురు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గ సంబంధించిన ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభకుకృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

## సేవాభావంతో ముందంజలో కంబాల శ్రీనివాసరావు ౨ గోకవరం రామసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, అయ్యప్ప మహా పడిపూజ ఏర్పాట్లు వేగంగా




**గోకవరం, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు గోకవరం ప్రాంతంలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. సామాజిక సేవను సదుద్దేశంతో కొనసాగిస్తున్న ఆయన, గత రెండేళ్లుగా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు నిరంతరాయంగా అందజేస్తున్నారు. ప్రతి మంగళవారం నాడు రామసేన సిబ్బందితో కలిసి ఆసుపత్రికి వెళ్లి, సహాయం అవసరమైన వారందరికీ ఆహార పదార్థాలు పంపిణీ చేయడం ఆయనకు అలవాటైంది. "నా దగ్గరకు కష్టంలో ఉన్నవారు వస్తే, 'లేదు' అనడం నాకు అలవాటు లేదు. సేవా కార్యక్రమాలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతూనే ఉంటాయి" అని కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సిబ్బంది సూర్యప్రకాష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా రామసేన ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఉదయం 6:00 గంటలకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లేఅవుట్ ప్రాంగణంలో జరిగే అయ్యప్ప స్వాముల మహా పడిపూజ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ మహోత్సవాన్ని కంబాల శ్రీనివాసరావు%-%పద్మావతి దేవి గంగారత్నం దంపతులు నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం, అనంతరం వడీ, బిక్ష వంటి భక్తి కార్యక్రమాలు జరుగనున్నాయి. రాత్రి 7 గంటల నుండి అంగరంగ వైభవంగా మహా పడిపూజ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి డాక్టర్ వల్లూరు జగన్నాథరావు శర్మ, కుమార్ గురుస్వామి ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి గురుస్వాములు, అయ్యప్ప భక్తులకు ఆహ్వాన పత్రాలు అందజేస్తూ, భక్తి పరవశంలో పాల్గొనాలని రామసేన సభ్యులు ఆహ్వానం పలికారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శివపార్వతుల కళ్యాణం

పుల్లలచెరువులో శివ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహి చారు.



**పుల్లలచెరువు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు గ్రామంలోని శివాలయంలో బుధవారం మధ్యాహ్నం 11 గంటల నుండి పురోహితుడు వడ్లమాను గోవర్ధన్ ఆచారి ఆధ్వర్యంలో ప్రజల ఆశీస్సులతో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి . గ్రామంలోని పెద్దల సహాయ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ. శివాలయ ప్రాంతం అంతా ఓం నమశ్శివాయ అంటూ మారు మోగింది. ఈ సందర్భంగా పురోహితుడు వడ్ల మాను గోవర్ధన ఆచారి మాట్లాడుతూ శివ పార్వతులు అన్నమాటను ఏవిధంగా మనం అర్థం చేసుకోవాలో ఈ సందర్భంగా పురోహితులు భక్తులకి వివరించారు అమరకోశంలో దానికి అనేక రకములయిన అర్థములు చెప్పబడ్డాయి. 'శివ' 'శివా' అనే రెండు శబ్దములు మనకి లోకములో వాడుకలో ఉన్నాయి. 'శివ' అంటే శంకరుడు. 'శివా' అంటే పార్వతీదేవి. ఆయన యొక్క శక్తి స్వరూపము.అమరకోశములో 'శివః' అంటే – 'శామ్యతి, పరమానంద రూపత్వాన్నిర్వికారో భవతి యితి శివః' – శివుడు నిర్వికారుడు. మనకు వికారములు ఉంటాయి. ఈ జగత్తులో ఉన్న సమస్త ప్రాణులకు, సమస్త జీవులకు ఆరు వికారములు ఉంటాయి. వీటిని షడ్వికారములు అంటారు. ఈ ఆరు వికారములు సమస్త ప్రాణులకు ఉండి తీరుతాయి. ఈ ఆరు వికారములు లేనిది ఏదయినా ఉన్నదా? ఉంది. అదే 'శివ'. ఆయన నిర్వికారమై, నిరంజనమై ఉంటాడు. ఇటువంటి పరమాత్మ స్వరూపం మీ కన్నులకు కనపడదు. వికారము పొందుతున్న జగత్తు మీ కళ్ళకు కనపడుతుంది. కానీ వికారం చెందుతున్న జగత్తుకు ఆధారంగా ఉన్నవాడు మీ కళ్ళకు కనపడడు. మరి ఈయనకు రూపం తీసుకు వచ్చి చూస్తే ఎలా ఉంటాడు అని వివరించారు అలాగే శివపార్వతుల కృపాకటక్షలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ప్రతిఒక్కరికో ఏ రుగ్మతలు లేకుండా ఆభగవంతుడు ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా లభించాలని,కొరుకుంటు "నమః. అని పురోహితులు వడ్లమాను గోవర్ధన్ ఆచారి అన్నారు. కార్యక్రమంలో పార్వతీ పరమేశ్వరుల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నరు.

# రాష్ట్రాన్ని టెంపుల్ టూరిజం హబ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం : మాజీమంత్రి ప్రత్తిపాటి





సకల దేవతల అనుగ్రహంతో రైతులకు మేలు జరిగితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, సభ్యుల్ని అభినందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు, ఏపీని టెంపుల్ టూరిజానికి హబ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానోద్దేశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సభ్యులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**సకల దేవతల అనుగ్రహంతో రైతాంగానికి మేలు కలగాలి..**

తిరుమల సహా పలు ప్రధానఃఆలయాలను కలుపుతూ ఆధ్యాత్మిక, పర్యాటక అనుభూతికి ప్రాధాన్య మిస్తూ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. ఆంజనేయస్వామి సహా సకల దేవతల అనుగ్రహం, ఆశీస్సులతో రాష్ట్ర రైతాంగానికి మేలు కలగాలని, అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. పేరు ప్రతిష్ఠలతో పాటు విద్వత్తు, మహిమ గల బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠకు ఎలాంటి మచ్చ లేకుండా, భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా నూతన ధర్మకర్తల మండలి నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఆలయ ఛైర్మన్ సహా ధర్మకర్తల మండలి నియామకంలో కూటమిపార్టీలకు సమప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఛైర్మన్ గా గుంటు కోటేశ్వరరావు, ధర్మకర్తలుగా పరుచూరి వెంకటేశ్వర్లు, అనిల్ , మర్రి శ్రీనివాసరావు, మద్దిరాల వెంకటేశ్వర్లు, కావూరి ముత్యాలమ్మ, రొంపిచర్ల జ్యోతి, కుంభా అనూష, కంభం పల్లి వెంకట సుకన్య, మురికిపూడి సంతోష్, తదితరులను నియమించడం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు.అనంతరం వారిని సన్మానించి, అభినందనలు తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు అంబటి సోంబాబు, కోడె హనుమంతరావు , పూసల హరిబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, తెలుగు మహిళా నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నా బస్సు ఆపని ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల ప్రాణాలతో ఆటపాటు!

ప్రయాణికుల వేడికీ స్పందించని కండక్టర్ నిర్లక్ష్యం

అఖండ భూమి న్యూస్ రిపోర్టర్ కుమార్ నివేదిక




**గోకవరం, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం బుధవారం గోకవరం నుండి రాజమండ్రి వెళ్తున్న ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. సింగల్ స్టాప్ బస్సు (నెంబర్ %ూ్రా 39 ఖ% 3679) లో బుధవారం ఉదయం చోటుచేసుకున్న ఘటన ప్రయాణికుల మనసులను కలిచివేసింది. ఉదయం 10.38 గంటలకు గోకవరం బస్ స్టాండ్ నుండి బయలుదేరిన బస్సులో ఒక ప్రయాణికుడికి అకస్మాత్తుగా ఆరోగ్య సమస్య (మెడికల్ ఎమర్జెన్సీ) ఏర్పడింది. ఆ సందర్భంలో తోటి ప్రయాణికుడు బస్సు డ్రైవర్, కండక్టర్‌ను బతిమిలాడుతూ ౨ "సార్, కాస్త ఆపండి%ూ% మెడికల్ ఎమర్జెన్సీ అండి%ూ%" అని వేడుకున్నప్పటికీ, సిబ్బంది "ఇక్కడ స్టాప్ లేదు, ఆపలేము" అంటూ నిర్లక్ష్యంగా, అసభ్యంగా స్పందించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. క్వారీ మార్కెట్ సమీపంలోని మనీషా ఫంక్షన్ హాల్ దగ్గర ఈ సంఘటన చోటుచేసుకుంది. అత్యవసర పరిస్థితుల్లో సాయం చేయాల్సిన ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తనపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం పక్కనపెట్టి బస్సు ఆపకపోవడం ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదకరమని, ఈ ఘటనపై ఆర్టిసి ఉన్నతాధికారులు తక్షణ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై "అఖండ భూమి" ప్రత్యేక రిపోర్టర్ కుమార్ మాట్లాడుతూ ౨ "ప్రయాణికుడి ప్రాణం ముందు స్టాప్‌లు, రూల్స్ అన్నీ రెండో స్థానంలో ఉండాలి. మానవత్వం ముందు క్రమశిక్షణ వెనుకబడకూడదు" అని అన్నారు. ఇలాంటి నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అవుతాయని ఆయన హెచ్చరించారు.

ప్రజా ప్రశ్నలు

1) మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో బస్సు ఆపకపోవడం సరైనదా?

2) ఆర్టిసి సిబ్బందికి ప్రయాణికుల భద్రతపై ఎలాంటి అవగాహన ఉంది?

3) ఇలాంటి ఘటనలపై క్రమశిక్షణ చర్యలు ఎప్పుడు తీసుకుంటారు?

## పలు వార్డులలో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని




**చిలకలూరిపేట నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆయా వార్డులలో వార్డు కౌన్సిలర్లతో కలసి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన శాసన సభ్యుల వారు పట్టణ అభివృద్ధి పై జరిపిన సమీక్షలలో కౌన్సిల్ సభ్యులు సూచించిన పనులు,పార్టీ ప్రతినిధుల ద్వారా వచ్చిన ప్రజా వినతులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత క్రమంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పలు వార్డులలో ప్రజా అత్యవసర పనులు మౌలిక వసతుల కల్పనకు ప్రత్తిపాటి సూచించిన పనులకు నేడు పనులు చేపట్టేందుకు గౌరవ కౌన్సిల్ సభ్యులతో కలసి శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు, దాంట్లో భాగంగానే 37వ వార్డు నందు 9.5లక్షలతో డ్రైన్, 34 వార్డు 8.7 లక్షలతో రోడ్డు, 32 వ వార్డులో 16.0లక్షలతో రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమాలలో ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు పాములపాటి శివ కుమారి,కోట నాయక్, రాజేంద్ర, టిడిపి పార్టీ నాయకులు తుబాటి శ్రీహరి,తొండెపు వెంకయ్య,రాములు నాయక్ ,చిన్న నాయక్ , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మన శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పైవార్డులలో శంకుస్థాపనలే నిదర్శనమని అన్నారు.

## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ చైర్మన్ గా పైడిపాల సూరిబాబు

ఈనెల 7వ తేదీ జగంపేట కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారోత్సవం

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను ఆహ్వానించిన చైర్మన్ పైడిపాల సూరిబాబు




**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** జగంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైడిపాల సూరిబాబును వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది. నవంబర్ 7వ తేదీ జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం చైర్మన్ సూరిబాబు ఆహ్వాన కమిటీ సభ్యులతో కలిసి జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఆహ్వాన పత్రాలకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గ సంబంధించిన ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ కు, వరుపుల సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వారి నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, పల్లికొండ భద్రం, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల దొంగలను పట్టుకుని బాధిత బాధ్యత కుటుంబాలకు భరోసా కల్పించాలి



**భువనగిరి నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా లో ఇటీవల వరుసగా గొర్రెల దొంగతనాలు జరగడంతో గొర్రెల కాపరుల కుటుంబాలు భయభ్రాంతులకు గురవుతున్నారని జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. బుధవారం నాడు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి సిపి ఆకాంక్ష్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న గొర్రెల దొంగలను వెంటనే గుర్తించి, అరెస్టు చేసి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. గొర్రెల దొంగతన కేసును వేగవంతం చేసి నిందితులను త్వరగా అరెస్టు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నెలల కాలంలోనే జిల్లాలో భువనగిరి, బీబీనగర్, భూదాన్ పోచంపల్లి మండలాలలో వరుసగా జరుగుతున్న దొంగతనాలను చూసి గొల్ల కురుమలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి లో మేడబోయిన బాలయ్య గొర్రెల మందలో అక్టోబర్ 28న 50 గొర్రెలను గుర్తుతెలియని దొంగలు ఎత్తుకు పోయారని గుర్తు చేశారు. గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నీలం బావి, రాజారావుపేట ప్రాంతాలలో సుమారు 47 గొర్రెలను, ఒక పొట్టేలు, మూడు మేకలు దోపిడికి గురయ్యాయని చెప్పారు. ఈ విషయాన్ని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడిచిన ఇటువంటి పురోగతి లేదని ఆరోపించారు. రాజారావుపేట, వడపర్తి లో దీపాలను ఎత్తుకెళ్లిన వ్యక్తులు, నాలుగు చక్రాల వాహనం, సిసి పుటేచి నమోదైన వీడియోలను బాధితులు పోలీసులకు పెట్టిన నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు. హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాలలో జీవాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. గొర్రెల దొంగతనలను అరికట్టేందుకు రాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, అధ్యక్షులు మద్దెపురం రాజు, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం, రాష్ట్ర నాయకులు ఎల్లంల సత్యనారాయణ, జిల్లా నాయకులు క్యాసని నవీన్, బీమగోని బాలరాజు, నరముల గణేష్, బుగ్గ లక్ష్మయ్య, బాధితులు మెడబోయిన బాలయ్య, మన్నెబోయిన రాములు, తదితరులు పాల్గొన్నారు.....

# టీఎస్ఎల్ఐపిసి భూములు ఆస్తులు ఆక్రమణకు కాకుండా చూడాలి :పులిగిల బాలయ్య..!!



**యాదాద్రి భువనగిరి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మాదిగ సమాజపు సామాజిక, ఆర్థిక సాధికారత కొరకు టీఎస్ ఎల్ఐపిసి (తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్)ను రక్షించడం, పునరుద్ధరించడం మరియు సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ అత్యవసర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మేము, మాదిగ సమాజ టీఎస్ ఎల్ఐపిసి (తెలంగాణ రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కోఆపరేషన్) పరిరక్షణ సమితి మరియు తెలంగాణ రాష్ట్ర దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ సభ్యులము, విప్లవాత్మక శుభాకాంక్షలు తెలియజేస మాదిగ సమాజపు సామాజిక, ఆర్థిక సాధికారత కొరకు టీఎస్ ఎల్ఐపిసి ( తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్)ను రక్షించడం, పునరుద్ధరించడం మరియు సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ అత్యవసర సమావేశం జరిగింది అని పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మేము, మాదిగ సమాజ సభ్యులు మరియు.టీఎస్ ఎల్ఐపిసి (తెలంగాణ రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ కోఆపరేషన్) సమితి మరియు తెలంగాణ రాష్ట్ర దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ సభ్యులము, విప్లవాత్మక శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎస్ ఎల్ఐపిసి)ను రక్షించడానికి మరియు పునరుద్ధరించడానికి మీ తక్షణ నిర్ణయాత్మక జోక్యాన్ని వినయంగా కోరుతున్నాము.టీఎస్ ఎల్ఐపిసి కేవలం ఒక కార్పొరేషన్ కాదుబీ ఇది మాదిగ సమాజపు అభివృద్ధికి, ఆర్థిక మనుగడకు 'ప్రాణవాయువు వంటిది. తోలు పరిశ్రమ రంగంలో జీవనోపాధి మరియు పారిశ్రామిక వృద్ధికి ఇది ఒక కీలక వేదికను అందిస్తుంది. దీని సమర్థవంతమైన కార్యాచరణ మా సమాజానికి సామాజిక న్యాయం అమలు చేయడంతో సమానం. ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని మేము మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నాము: ఆస్తుల పరిరక్షణ: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీఎస్ ఎల్ఐపిసి భూములు మరియు ఆస్తులు ఆక్రమణకు లేదా దుర్వినియోగానికి గురికాకుండా కాపాడటానికి తక్షణమే మరియు కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఆర్థిక మరియు కార్యాచరణ పునరుద్ధరణ: టీఎస్ఎల్ఐపిసి కార్యకలాపాలను బలంగా పునరుద్ధరించడానికి తగిన నిధులను, కేటాయించి టీఎస్ ఎల్ఐపిసి లో లెదర్ టెక్నాలజీస్టులను యితర సిబ్బందని నియమించాలి, కేంద్ర నిధులు గ్రాంట్లు రప్పించాలి, మరియు బ్యాంకు రుణాలను సురక్షితం చేయాలి. కార్పొరేషన్ యొక్క ఆదేశాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు అమలు చేయడానికి అవసరమైన 100 మంది సిబ్బందిని తక్షణమే నియమించాలి. మౌలిక సదుపాయాల అభివృద్ధి కళాకారులు మరియు పారిశ్రామికవేత్తలకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక లెదర్ పార్కుల నిర్మాణం మరియు అభివృద్ధిని వెంటనే ప్రారంభించాలి. భారీ ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడానికి టీఎస్ ఎల్ఐపిసి ద్వారా మాదిగ సమాజం లెదర్ షాపులు మరియు ఉత్పత్తి యూనిట్లను స్థాపించడానికి మద్దతు ఇవ్వాలి.టీఎస్ ఎల్ఐపిసిభూములు చర్మకారేతరులకు కాకుండా చర్మ వృత్తి, లేదర్, తోలు ఉత్పత్తి సంబంధిత పనులకు మాత్రమే చేయు సంప్రదాయ చర్మకార మాదిగలకే కేటాయించాలినైపుణ్యాల పెంపుదల మరియు ఉపాధి: నైపుణ్యం కలిగిన కళాకారులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి శిక్షణ, సాంకేతిక అంశాలు మరియు సంస్థాగత ఆర్థిక సహాయం అందించే పథకాలను అమలు చేయాలి, తద్వారా స్థిరమైన ఉపాధి కల్పనను నిర్ధారించాలి. టీఎస్ ఎల్ఐపిసి యొక్క సంపూర్ణ పునరుద్ధరణ మాదిగ సమాజానికి ఆర్థిక సాధికారత మరియు సామాజిక న్యాయానికి ప్రత్యక్ష మార్గమని మేము నమ్ముతున్నాము. సమాజంలోని అత్యంత బలహీన వర్గాల పట్ల మీ నిబద్ధతను ప్రదర్శించడానికి ఈ సమస్యను మీరు సమర్థించాలని మీ గౌరవనీయ నాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమస్యపై తమరు వ్యక్తిగతంగా దృష్టి సారించి, మాదిగ సమాజాన్ని ఆర్థిక అభివృద్ధి పరచుటకు అనుకూల కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాము.....


# రైతాంగానికి అండగా నిలబడదాం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర చెల్లించకుండా పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి, అండగా నిలవాల్సిన అవసరం మనందరిపై ఉంది. దేశంలో రెండు కోట్ల రూపాయలు వెచ్చించి ఒక జంట కుక్కలు కొనుగోలు చేసే స్థాయిలో ఉన్న మన దేశం రైతులకు ఎందుకు అండగా నిలబడా లేకపోతున్నాం. 20 కోట్లు వెచ్చించి ఒక్కరే ప్రయాణించే కార్లు కొనుగోలు చేసే స్థాయిలో ఉన్న మన దేశం రైతాంగానికి ఎందుకు రక్షణ కల్పించలేకపోతున్నాం. 200 కోట్లు వెచ్చించి క్రికెట్ జట్లను వేలంలో కొనుగోలు చేసే స్థాయిలో ఉన్న మన దేశ పెట్టుబడిదారులు రైతాంగం కోసం ఎందుకు ముందుకు రాలేకపోతున్నారు. లక్ష కోట్ల రూపాయల పెట్టుబడిదారుల హక్కులను మాఫీ చేసే పాలకులు రైతాంగం బాధలను తీర్చేందుకు ఎందుకు ముందుకు రాలేకపోతున్నారు. 20వేల కోట్ల రూపాయలు వినోదానికి కేటాయించే మన దేశం మనకు అన్నం పెట్టే రైతుకు ఎందుకు అండగా ఉండలేకపోతున్నాం. రెండు లక్షల కోట్ల విలువైన స్ట్రక్రం (హెయిర్ వేవ్స్) వేలం వేసే స్థాయిలో ఉన్న మన పాలకు లు రైతుల కష్టాల పరిష్కారం కోసం ఎందుకు శ్రద్ధ చూపడం లేదు. మమ్మల్ని లేదా మేము పండించే ధాన్యాన్ని మాత్రం ఎవరు వేలం వేయడానికి రారు అని రైతులు ప్రశ్నిస్తుంటే, సగటు భారతీయునిగా మనం ఎందుకు స్పందించడం లేదు. పంట పండించిన రైతు బిక్షగాడిగా మారుతుంటే, అధిక ధరలకు అమ్మే వ్యాపారులు మొత్తం లక్షాధికారులు అవుతున్నారు. చదివే హృదయం నొప్పించింది, నేను చదివాను, పంచుకున్నాను, రైతులను రక్షించకపోతే రేపటి భవిష్యత్తు ఏమిటి....

## నవీన్ యాదవ్ విజయమే ప్రజా ప్రభుత్వానికి దీవెనలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....





**ఆలేరు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ విజయం ద్వారా ప్రజలు ప్రజా ప్రభుత్వానికి దీవెనలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రహమత్ నగర్ ఇంచార్జి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేతృత్వంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూగత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురిచేసిందని ఆరోపించారు. అనాలోచిత నిర్ణయాలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, అభివృద్ధి సంక్షేమలకు పథకాలకు నిధులు లేకుండా చేశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించడం ద్వారా ప్రజా ప్రభుత్వానికి ప్రజలు దీవెనలు అందించాలని కోరారు. రహమత్ నగర్ లో పలు బూత్ లల్లో ఇంఛార్జి గా ఉన్న బీర్ల అయిలయ్య సుమారు 1500 మంది తో పెద్ద ర్యాలీ నిర్వహించి, కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి...



**హైదరాబాద్ నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా ఎంపిక అయిందని ఎకనామిక్ సర్వే వెల్లడించింది. 2024, 25 ప్రకారం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా తలసరి జిడిపి దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా నిలిపింది. దీని ప్రకారం జిడిపి 11.46 లక్షలు ఉండగా, ఆ తర్వాత గురు గ్రహం 9.05 లక్షలు, బెంగళూరు అర్బన్ 8.9 3, గౌతం బుద్ధ నగర్ నోయిడా సోలార్ హెచ్చి, నార్త్ అండ్ సౌత్ గోవా, సిక్కిం, దక్షిణ కన్నడ, ముంబై 6.57, అహ్మదాబాద్ లు నిలిచాయి...

## ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ స్టిక్కర్ ఆవిష్కరణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అను స్టిక్కర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాతవరం మండలంలో ప్రతి ఇంట ప్రతి ఇంటా స్వదేశీ అండ్ స్టిక్కర్ని అంటించాలని నాతవరం మండల అధ్యక్షులు సబి కుమార్ స్వామి పిలుపునిచ్చారు డియర్ వరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు విదేశీ వద్దు స్వదేశీ ముద్దు అని నినాదంతో ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వాడాలని తద్వారా మన దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఆర్థికంగా బలపడతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గవిరెడ్డి త్రినాథ్ ఎర్ర సూర్యనారాయణ లాలం వెంకటరమణారావు వేముల సూర్యనారాయణ అన్నం రెడ్డి శ్రీరామమూర్తి ద్వారపురెడ్డి సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న మురళిరాజు



**ప్రత్తిపాడు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం గ్రామంలో శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు ,కటకం ఈశ్వరరావు ముదునూరి సీతారామరాజు కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు నల్ల వెంకటేష్ గోనగాని రామకృష్ణ తిమ్మిశెట్టి రాజా గదులు శివ నానిపల్లి వెంకన్న కోలా సూరిబాబు దొడ్డిపట్ల శివ కర్రి రాము పిట్టి లోవబాబు వేములూరి మణికంఠ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డా'విజయ విజయ భారతికి కి అభినందనలు

పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినర్ "బాకూరు పాండురాజు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీలంకలో కంబో యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అంశంపై ప్రసంగించేందుకు వెళ్తున్న చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతికి పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినేట్ బాకూరు పాండురాజు అభినందనలు తెలియజేశారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలు పాండురాజు మాట్లాడుతూ ఈనెల ఐదు నుండి 10వ తేదీ వరకు శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ సెమినార్ రాష్ట్రం లో అల్లూరు సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతం నుండి పాల్గొనడం ఈ ప్రాంతానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు వచ్చాయన్నారు. ముఖ్యంగా చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పేరు ప్రఖ్యాతలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు ప్రిన్సిపల్ విజయభారతికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ తీగలు వరి పొలాల్లో రైతులకు పొంచి ఉన్న ముప్పు..!



**పిట్టల వాని పాలెం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పిట్లవానిజి పాలెం మండలం లోని పరిశావారిపాలెం సిరిపూడి అమ్మ తల్లి గుడి మధ్యలో గల వరి పంట పొలాల్లో ఇటీవల కురిసిన ముందా తుఫానుతో విద్యుత్ స్తంభం విరిగి వరి చేనులో పడిపోయింది ఆ తీగల ద్వారా ఇప్పటికీ విద్యుత్ ప్రవహిస్తోంది రైతులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటి ఇప్పటివరకు స్పందన లేదు ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రాణ నష్టం జరగకుండా చూడాలని రైతులు ప్రజలు కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నారు

## అన్నవరం సత్యదేవుడి గిరి ప్రదక్షిణలో ప్రసాద వితరణ, కూల్ డ్రింక్స్, మజ్జిగ ప్యాకెట్స్, మంచినీళ్లు ప్యాకేజ్ పంపిణీ చేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు కూల్ డ్రింక్స్, ప్రసాదం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట, అన్నవరం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అన్నవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి రోజున శ్రీ సత్యదేవుడు రమాదేవిల గిరి ప్రదక్షిణ యాత్ర లక్షలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. మార్గ మధ్యలో కాలినడకన లక్షలాదిగా వెళుతున్న భక్తులకు స్వామివారి పల్లకి స్వామివారి రథం యాత్రలో పాల్గొన్న భక్తులకు జగ్గంపేట గ్రామానికి చెందిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మజ్జిగ, పులిహోర, బిస్కెట్స్, రవ్వ కేసరి, కూల్ డ్రింక్స్, వాటర్ ప్యాకెట్ వంటి తినుబండారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని వారి చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సత్యదేవుడు కృపాకటాక్షాలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఏ రుగ్మతలు లేకుండా ఆ భగవంతుడు ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా లభించాలని మా ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మా ప్రియతమ యువనేత జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం తీసుకున్నానని తెలియజేశారు.

## సెక్రటేరియట్లో సుదర్శన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ శుభాకాంక్షలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి గారిని సెక్రటేరియట్లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మనలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంత్రి పదవి రావాలని అభిషేకం చేసిన : కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ లింగోజు కిరణ్ కుమార్..!!




**చండూరు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పదవ వార్డు కు చెందిన లింగోజు కిరణ్ కుమార్ కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ చైర్మన్, కార్తీక పౌర్ణమి సందర్భంగా చండూరులోని 400 సంవత్సరాల శివాలయంలో దర్శించుకుని, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంత్రి పదవి రావాలని అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. అదేవిధంగా వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలో ఆ శివయ్య ఆశీస్సులు ఉండాలని, త్వరలో మంత్రి రాజన్న అనే శుభవార్త వినాలని కోరారు..

## శిథిలావస్థలో ఉన్న పాఠశాల అదనపు గదుల కూల్చివేత పనులను పరిశీలించిన తిరుమల్ గౌడ్...



**నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. పలుగడ్డ ఉన్నత పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో 2 అదనపు గదులు ఇబ్బందికరంగా ఉండగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కూల్చివేత పనులను నిర్వహించారు. ఆయా పనులను తిరుమల గౌడ్ పరిశీలించారు. డీఈఓ రాజుతో మాట్లాడి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జస్వంత్ రావు తన చొరవతో శిథిలావస్థలోనున్న అదనపు గదులను కూల్చివేయటం విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## మిరియంపల్లి కంకణాలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది




**త్రిపురాంతకం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి మరియు కంకణలపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. పంట వేసి ఇంకా ఎవరైనా పంట నమోదు చేసుకొని రైతులు ఉంటే పంటల నమోదు చేపించుకోవాలని చెప్పారు.మీ పంట నమోదు అయిందో లేదో చూసుకోగలరు అని తెలిపారు. పంట నమోదుకు ఈ నెల 8 వ తేది చివరి తేది అని తెలిపారు.అలాగే కంకణల పల్లి గ్రామంలో వరి పొలాలను పరిశీలించటం జరిగింది. వరి పంటలో ఆకు చుట్టూ పురుగు, రసం పీల్చే పురుగులను గమనించారు, ఆకులు ఎరుపు రంగుకు మారటం గమనించటం జరిగింది.ఆకు ముడత యూరియా అధిక మోతాదులో వాడకం వలన సక్రమించినది అని తెలపటం జరిగింది, దీని నివారణకు యూరియా వాడకం తగ్గించమని తెలపటం జరిగినది. ఆకు ముడత కు, రసం పీల్చే పురుగు నివారణకు ముందస్తు చర్యగా, కార్టాఫ్ గుళికలు లేదా క్లోరిపైరిపాస్ 5 మీ/ లీటర్ నీటిలో వేసుకుని పిచికారీ చేసుకున్నట్లు అయితే కొంత వరకు పురుగు ఉదృతి తగ్గించుకోవచ్చని తెలిపారు, హెక్స కొనాజోల్ 2.5 లీటరు నీటికి వాడకం ద్వారా తెగుళ్ల నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు, అదే విధంగా మిరియం పల్లి గ్రామంలో మొక్క జొన్న పంటను పరిశీలించటం జరిగింది. మొవ్వ పురుగు ఉదృతి ఎక్కువ ఉన్నది అని గమనించారు. మొవ్వ పురుగు నివారణకు ఫోరెట్ గుళికలు 5 కేజీ ఎకరానికి వాడాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉదృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ , బ్రహ్మయ్య,మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు

## స్థానిక సంస్థలకు సమాయత్తం కండి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రత్న భరత్





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రత్న భరత్ మాట్లాడుతూ నాతవరం మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఎప్పటి నుండే స్థానిక ఎన్నికలకు సమాయత్వం కండి అని మండలంలో 65 బూతులలో పూర్తిస్థాయి లో కమిటీలు ఏర్పాటు చేయాలని గ్రామస్థాయిలో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలియపరచాలని శక్తి కేంద్రాలు పూర్తి చేయాలని ఆయన అన్నారు ఇకనుండి గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో నాతవరం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సవి కుమారస్వామి జిల్లా నాయకులు శ్రీరామ్ రెడ్డి సూర్యనారాయణ కిల్లాడ సత్యనారాయణ గాదె శ్రీనివాసరావు గవిరెడ్డి త్రినాథ్ ఎర్ర సూర్యనారాయణ వెలగా జగన్నాథం వేముల సూర్యనారాయణ నాతవరం మండలం ప్రధాన కార్యదర్శి మురళి మండలంలో గల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వెన్నా శివ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ భక్తులకు పండ్లు,శీతల పానీయాలు వితరణ

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా భక్తులకు పంపిణీ





**ప్రత్తిపాడు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులకు దాహార్తిని తీర్చడానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో మజ్జిగ,త్రాగునీరు వంటి శీతల పానీయాలతో పాటు పండ్లు వితరణ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కొనియాడారు. పవిత్ర కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు.రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు విచ్చేయడంతో అన్నవరం జనసంద్రమైంది.గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులకు దారి మార్గంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) కౌంటర్ ఏర్పాటు చేసి మజ్జిగ త్రాగునీరు అంటే శీతల పానీయాలతో పాటు పండ్లు ఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన కూటమి శ్రేణులకు,భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్,బద్ది రామారావు,ఈగల దేవుళ్ళు,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,నాయకులు అంబటి రాంబాబు,సాధనాల లక్ష్మీబాబు,గ్రంధి చక్రి, ముప్పనబోయిన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు నిచ్చే కార్తీక దీపోత్సవం

త్రిపురాంతకేశ్వరాలయానికి బారులు తీరిన భక్తులు






**త్రిపురాంతకం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకేశ్వర ఆలయానికి భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి రోజు అయినటువంటి త్రిపురాంతకేశ్వర ఆలయ ఆవరణలో బుధవారం కార్తీక దీపాలు వెలిగించారు శుభము కలుగుతుందని ఆశతో శివనామ స్వర్ణతో త్రిపురాంతకేశ్వరి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించారు వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి హాజరై కన్నుల పండుగగా వీక్షించినారు త్రిపురాంతకేశ్వర ఆలయం నందు భక్తులు ఉపవాసాలతో నాగార్జునసాగర్ ప్రధాన కాలువ వద్ద పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక జ్యోతులను వెలిగించారు మహిళలు శివనామ స్మరణ చేసుకుంటూ ఆరనీకు మా ఈ దీపం కార్తీకదీపం పాటలతో భక్తులు ఉత్సాహబరితంగా తన్మయత్వంతో శివనామస్మరణ చేసుకుంటూ అంగరంగ వైభవంగా భక్తులు ఆలయంలో ఈ పవిత్రమైన కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు ఫలిస్తాయని స్వామి వారిపై నమ్మకంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించారు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి దొంత. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులు వారి వారి సామాజిక అన్నదాన సత్రాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆలయానికి వేలాదిగా హాజరైన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు

## సోమేశ్వర ఆలయంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు.



**ఆలేరు నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** కార్తీక మాసంలోని కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాడు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల ప్రాచీన ఆలయం అయినా చండికాంబ సమేత సోమేశ్వర ఆలయానికి తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు అవుతున్న దృశ్య ఆలేరు సిఐ యాలాద్రి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇద్దరు ఎస్ఐలు, 40 మంది పోలీసు కానిస్టేబుల్ తో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకున్నామని అన్నారు......

# చెంచు గిరిజనులకి ప్రభుత్వ పథకాలపై అవగాహన

అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం







**పుల్లల చెరువు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు, చెంచు గిరిజన యువత అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం గారపెంట చెంచుగూడెం గ్రామంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అసిస్ట్ ప్రాజెక్టు హెడ్ శ్రీమతి ఎం. విష్ణు ప్రియ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ టి. రామారావు నాయకత్వంలో, ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ కె. వెంకట శివప్రసాద్ గారి సూచనల మేరకు, అలాగే పుల్లలచెరువు ఎమ్మార్వో అశోక్ రెడ్డి, ఎంపీడీవో సంజీవరావు గారి సహకారంతో గ్రామంలోని చెంచు కమ్యూనిటీ హాల్ వద్ద జరిగింది. మండలంలోని 12 చెంచు గూడెల నుండి యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు. అసిస్ట్ ఏరియా కోఆర్డినేటర్ ఏ. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పుల్లలచెరువు మండలంలోని చెంచు గ్రామాల్లో సంస్థ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేస్తూ ఆధార్ కార్డులు, బియ్యం కార్డులు, ఉపాధి హామీ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, జనన మరణ ధృవపత్రాలు వంటి సచివాలయ సేవలను ప్రజలకు చేరవేస్తున్నామని వివరించారు. ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించాలని, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలు గిరిజనులకు అత్యంత ఉపయోగకరమని చెప్పారు. మండల పరిషత్ సూపరిండెంట్ మరియదాసు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మోషే మాట్లాడుతూ, గిరిజన కుటుంబాలలో ఎక్కువ మంది సభ్యులు ఉన్నచో వారికి రెండు జాబ్ కార్డులు జారీ చేస్తున్నామని, నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ క్యాంపులు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పుల్లలచెరువు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో తాను నిరంతరం పర్యటిస్తూ వైద్య సేవలు అందిస్తున్నానని, ఐటీడీఏ ద్వారా అందించిన వాహనం ద్వారా అత్యవసర వైద్యసేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది ద్వారా ఆరోగ్య సూచనలు తీసుకోవాలని గిరిజన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, హనుమంతరావు, సచివాలయ సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎన్. రాజ్యలక్ష్మి, శామ్యూల్, పోలయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది మరియు గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల యోగక్షేమాలపై అశ్రద్ధ అస్సలు సహించను

## ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి







**రంపచోడవరం నియోజకవర్గం, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, పాఠశాలల్లో వారికి సంబంధించిన అన్ని అంశాలపై యాజమాన్యం పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి స్పష్టం చేశారు. బుధవారం ఆమె స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థుల వసతి, ఆహార వసతులు, ఆరోగ్య పరిస్థితులు, పాఠశాల పరిశుభ్రతను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "విద్యార్థుల యోగక్షేమాలపై ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సహించను. బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరు కర్తవ్యనిబద్ధతతో వ్యవహరించాలి. పాఠశాల యాజమాన్యం విద్యార్థులపై నిత్యం పర్యవేక్షణ చేయాలి" అని హెచ్చరించారు. ఇటీవల 8వ తరగతి విద్యార్థిని ఒకరు అదృశ్యమై, అనంతరం తిరిగి పాఠశాలకు వచ్చిన ఘటనపై స్పందించిన ఆమె, "ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదు. ప్రతి విద్యార్థి భద్రత పాఠశాల యాజమాన్యానికి సమగ్ర బాధ్యత" అని స్పష్టం చేశారు. అదృశ్యమై తిరిగి వచ్చిన విద్యార్థినిని పరామర్శించిన శిరీష దేవి, "భయపడకుండా చదువుపై దృష్టి పెట్టు, ఎలాంటి ఇబ్బంది వచ్చినా నన్ను నేరుగా సంప్రదించు" అంటూ ఆత్మవిశ్వాసం కల్పించారు. తరువాత పాఠశాల సిబ్బందితో సమావేశమై ఆమె పలు సూచనలు చేశారు. విద్యార్థుల మానసిక పరిస్థితులను అర్థం చేసుకుని సానుకూల వాతావరణం కల్పించాలి. ఆహార పట్టిక ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో నిరంతరం పరిశీలించాలి. వంటగదులు, వసతి గృహాలు, తరగతులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఆమె, వారికి అందుతున్న రాయితీలు, యూనిఫార్ములు, ఆరోగ్య పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. "ప్రభుత్వం మీ చదువు కోసం చేస్తున్న ప్రతి చర్యను సద్వినియోగం చేసుకోండి" అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల ఆహారశాలను కూడా పరిశీలించిన ఆమె, వంట విధానాలు, పరిశుభ్రతపై పలు మార్గదర్శకాలు సూచించారు. "ఈ విద్యాసంవత్సరంలో ఆశ్రమ పాఠశాలలు మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలి" అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అప్పాజీ, పుత్సల గురునాథరెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మళ్ళా దుర్గాప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యుడు దూడ ప్రణీత్, తెలుగు యువత అధ్యక్షులు మళ్ళా బాలరామ్, ఉప సర్పంచ్ పల్లాల భూపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఎరుబండి రాంబాబు, ఎస్కే మస్తాన్, జనసేన యూత్ అధ్యక్షులు బి.సత్య, బి.శివరాజు, ఐటీడీపీ మండల కన్వీనర్ పాము రాంబాబు, ఎంపీడీఓ కిషోర్, ఏటిడబ్ల్యో జి.తులసిదాస్, ప్రధానోపాధ్యాయులు జ్యోతిలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సిఐటియు మంచిర్యాల జిల్లా మూడో మహాసభల కరపత్రం విడుదల




**బెల్లంపల్లి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నవంబర్ 15,16 తేదీలలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో సిఐటియు మంచిర్యాల జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఉద్యోగ కార్మిక ఉద్యమ శ్రేయోభిలాషులారా ఉద్యోగులు కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు మంచిర్యాల జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా అబ్బోజు రమణ సిఐటియు జిల్లా అధ్యక్షులు చల్లూరి దేవదాస్ సిఐటియు బెల్లంపల్లి మండల కార్యదర్శి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేటువంటి నిర్వాకుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు.నెలలు గడిచిన ప్రభుత్వాలు బిల్లులు చెల్లించడం లేదు. ఇప్పటివరకు 9,10 తరగతి విద్యార్థుల బిల్లులు 5 నెలలుగా పెండింగ్ లో ఉన్నాయి 3 నెలల జీతాలు అలాగే 8 నెలల కోడిగుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి అదే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల కు ఉదయం పూట టిఫిన్లు పెట్టాలంటూ చెప్పడం జరిగింది. దీనిపై జిల్లా మండల విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన నిర్వాకుల పైన ఒత్తిడి చేసి మరి టిఫిన్లు పెట్టించారు.ఒక్కొక్క నిర్వాహకులు 70 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు అప్పుచేసి మరి టిఫిన్లు పెట్టారు.టిఫిన్లు పెట్టి సంవత్సరాలు గడిచింది.ఆ టిఫిన్ల బిల్లులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదన్నారు.పథకం నిర్వహణ సక్రమంగా సాగాలంటే బకాయి వేతనాలు,బిల్లులు తక్షణమే చెల్లించాలి. యూకు బేర్ నుండి మధ్యాహ్న భోజన బిల్లులు విడుదలను మినహాయించి గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లో వేయాలి.రాష్ట్రమంతటా గృహ లక్ష్మీ పథకం అమలు చేస్తున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటున్న ప్రభుత్వం ఆచరణలో వివక్ష చూపుతున్నారు.అవసరమైన గ్యాస్ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరపర చేయాలని సి ఐ టి యు డిమాండ్ చేస్తుందన్నారు.అదేవిధంగా తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ... అన్ని పాటశాలల్లో కొత్త మెనూ తీసుకొచ్చి రెండు రకాల కూరలు పెట్టాలని,సాంబరు రాగి జావా పోయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారు.కేటాయించిన బడ్జెట్ పాత మేనుకే సరిపోవడం లేదు కొత్త మేను ఎలా పెట్టాలి,కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించి కార్మికుల అదనపు పనికి అదనపు వేతనం చెల్లిస్తేనే నిర్వాణ చేయడం సాధ్యమవుతుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు పెంచి అందు కనుగుణంగా బడ్జెట్ను కేటాయించాలి.ఒకవైపు ప్రభుత్వాలు బిల్లులు చెల్లించట్లేదు,మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల హాజరును ఆన్లైన్లో నమోదు చేయాలంటూ 60 ఏళ్లు పైబడిన వాళ్లను తొలగిస్తామని అధికారులు బెదిరిస్తున్నారు.సమస్యలు పరిష్కరించకపోగా పెండింగ్లో ఉన్న బిల్లులు కూడా సకలంలో చెల్లించకుండా భోజన కార్మికులను తొలగిస్తామంటూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. డిమాండ్స్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి కార్మికురాలికి ప్రతి నెల రూ 10,000/-వేలు రూపాయలు వేతనం చెల్లించాలి.మధ్యాహ్న భోజన పథకం బిల్లుల నిర్వహణయూ కుబేర్ నుండి మినయించాలి.టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన టిఫిన్ బిల్లులు చెల్లించాలి. పెరిగిన ధరల కనుగుణంగా ప్రతి విద్యార్థికి 20 లు మే ను చార్జీలు పెంచాలి. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుకరించరాదు. ప్రతి కార్మికురాలికి ఈఎస్ఐ పిఎఫ్ మరియు ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి. కార్మికులందరికీ కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి.ఐడి కార్డులు ఇవ్వాలి.కార్మికుల అక్రమ తొలగింపులు అధికారుల వేధింపులు ఆపాలి. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో వంటగదిని నిర్మించాలి వంట పాత్రలు ఇవ్వాలి. గ్యాస్ ను కోడిగుడ్లను ఉచితంగా ప్రతి పాఠశాలకు సరపర చేయాలి. స్వీపర్లుగా పనిచేస్తున్న కార్మికులకు వారి అకౌంట్లోనే వేతనాలు జమ చేయాలి. లేనట్లయితే చలో కలెక్టరేట్ నవంబర్ 12 తారీఖున కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పుష్పలత, రమాదేవి,అమృత,సరోజ,సత్యక్క, కళావతి,ఓదెక్క,చంద్రకళ,ఫరీదా,శాంత, శారద,ప్రమీల,రాజేశ్వరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## నవీన్ యాదవ్ వైపే ప్రజల మొగ్గు....

కాంగ్రెస్ నాయకుల ధీమా....








**ఆలేరు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు కోసం నియోజకవర్గంలోని అనేక కాలనీలలో గడపగడపకు తిరుగుతూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ డాక్టర్ మల్లు రవి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ప్రతి ఒక్కరి నోట యువకుడు అయిన నవీన్ యాదవ్ పేరు వినిపిస్తుందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు సామాజిక మాధ్యమాల్లో ఎన్ని అసత్యపు ప్రచారాలు చేసిన జూబ్లీహిల్స్ ప్రజల మధ్యలో పుట్టి పెరిగిన నవీన్ యాదవ్ ప్రజల కష్టకాలంలో చేసిన సహాయాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరి నోటా నవీన్ యాదవ్ పేరు వినిపించడం ద్వారా ఎన్నికలకు ముందే నవీన్ యాదవ్ ఎన్నిక లాంఛనంగా మారిందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ, డివిజన్ అధ్యక్షురాలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుంది...!!

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ



**మునుగోడు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. మునుగోడు మండల పరిధిలోని బీరెల్లి గూడెం, గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, ఏపీఎం గోసుల భాస్కర్, ఏఈఓ మాధగోని నర్సింహ్మాగౌడ్, సీఆర్పీ దీపిక, కోరే యాదయ్య, రైతులు యంపల్ల నరసింహ, దోటి వెంకటేశ్వర్లు, నర్సింహ్మ, వెంకన్న, యంపల్ల రాజమల్లు, సత్యనారాయణ, సంఘ బంధం అధ్యక్షురాలు దాసరి ఊర్మిళ, కన్నెబోయిన సునీత పాల్గొన్నారు...

# సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

సిఐటియు....



**ఆలేరు నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ఆరోపించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలో జరిగిన గ్రామీణ హమాలీ కార్మికులతో కలిసి సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి, కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసే కనీస హక్కును సైతం హరించి వేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్మికులు తమ హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికుల పని గంటలను 12 గంటలకు పెంచుతూ, కార్మికులకు తీరని నష్టం చేసే నూతన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను ఆధునిక బానిసత్వంలోకి నెట్టివేసేందుకు చేస్తున్న కుట్లను గ్రహించి సంఘటిత పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రతి కార్మికుడు రోజువారిగా 200700 క్యాలరీలు, 65 గ్రాములకు ప్రోటీన్ ఇచ్చే పాలు, గుడ్లు, మాంసం తీసుకోవాలని ఆరోగ్య సంస్థలు చూసి ఉంటే కార్మికులకు రోజువారి వేతనం 175 రూపాయలు సరిపోతుందని నేషనల్ ఫ్లోర్ లెవెల్ మినిమం వేస్ కమిటీ ప్రకటించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. 178 రూపాయలతో పౌష్టికాహారం ఏ విధంగా కొనగలరో చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అనుసరిస్తూ 2012 నుండి నేటి వరకు కార్మికులకు కనీస వేతనాల సవర్ణ చేయడం లేదని గుర్తు చేశారు. కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, హక్కులను కాపాడుకోవాలని అన్నారు. జిల్లా మహాసభలను రామన్నపేటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో కార్మికుల సమస్యలపై కులంకుషంగా చర్చించి, భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుండి ద్వేష స్థాయి వరకు ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సంగి రాజు, నాయకులు మద్దేబోయిన ఉప్పలయ్య, బైరపాక అశోక్, కట్కూరి బాలరాజు, ఆంజనేయులు, స్వామి, మద్దెబోయిన శివ, పెండాల నరసయ్య, తాంద్ర దేవా స్వామి, బాకీ ఎల్లయ్య, బైరపాక రమేష్, కొడిదల ఉమేష్, బైరపాక వెంకటేష్, నకరకంటి రాంనర్సయ్య, బలవంతుల శ్రీకాంత్, రహీం, తదితరులు పాల్గొన్నారు.....

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన డిఎస్పి మధుసూదన్



-మినుగు అమ్మన్న పెద్ద రాజన్న జ్ఞాపకార్థం..

-అంగరంగ వైభవంగా భీమన్న దేవుడి కళ్యాణ మహోత్సవం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని చేపురు గ్రామంలో భీమన్న దేవుని కల్యాణ మహోత్సవాన్ని నాయక్ పోడ్ కులస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే ముగ్గులు వేసి మహిళలు మంగళ హారతులతో స్వామికి హారతి ఇచ్చి, అగ్నిగుండం కుటుంబ సభ్యులు అగ్నిలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా గతంలో కంటే ఘనంగా భీమన్న దేవుడి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భీమన్న దేవుని గుడి నిర్మాణం చేసి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపురు గ్రామానికి చెందిన మినుగు నాగరాజు తండ్రి కీ,శే,లు మినుగు అమ్మన్న పెద్ద రాజన్న జ్ఞాపకార్థం సంఘ సభ్యుల సహకారంతో జిల్లా స్థాయి ఆదివాసి నాయక్ పొడ్ కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిఎస్పి మధుసూదన్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సాయన్న, ఆదివాసి నాయక్ పోడ్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రామచందర్, గౌరవ అధ్యక్షుడు బండారి భోజన్న కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఆదివాసి నాయక పోడ్ కులస్తుల ఐక్యంగా జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించడం శుభ పరిణామని, నాయక్ పోడు కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేందర్, ప్రధాన కార్యదర్శి కోసేడుగు రవి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ జెడ్పిటిసి సారంగి నడిపి సాందన్న, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్, చేపూర్ తాజా మాజీ సర్పంచ్ ఇందూర్ సాయన్న, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగాధర్, ఆర్మూర్ మండల ఆదివాసి నాయక్ పోడ్ ప్రధాన కార్యదర్శి గౌతమ్, నాయకపోడు కులస్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కౌండిన్య మహర్షి జయంతి వేడుకలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలో పెర్కిట్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం శ్రీ కౌండిన్య మహర్షి జయంతి వేడుకలు జిల్లా గౌడ సంఘం, జిల్లా గౌడ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తుల మూల పురుషుడు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు దేగాం యాదగౌడ్, గౌడ సంఘం డివిజన్ అధ్యక్షుడు రామా గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. కుల వృత్తిని కాపాడుకొనెలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. అన్ని రంగాల్లో గౌడ కులస్తులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ యువసేన కార్యవర్గం శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్, సునీల్ గౌడ్, నరేందర్ గౌడ్, హరీష్ గౌడ్, చరణ్ గౌడ్, వివిధ మండలాల గౌడ యువసేన అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఉదయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నవీన్ గౌడ్, సంతోష్ గౌడ్, మండలాల గౌడ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో నుండి నిందితుడు పరారీ

-గత 26 రోజులుగా పోలీసులు వెతుకులాట..

-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన పరారీ సంఘటన..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ కార్యాలయంలో చెత్త బండి లో డ్రైవర్ గా పనిచేస్తున్న ఒన్మానే పాండు, మామిడిపల్లి జవాన్ నూత్ పల్లి సంతోష్ ల మధ్య చీపురు విషయంలో ఆగస్టు 7న ఘర్షణ జరిగింది. దీంతో సంతోష్ అక్కడే ఉన్న ఇటుకతో పాండు పై దాడి చేయడంతో కుడి చేయి ఎముక విరిగింది. పాండు సంతోష్ పై ఆగస్టు 8న ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు 118(1)-296 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటినుండి పరారీలో ఉన్న సంతోష్ అక్టోబర్ 11న పోలీసులకు దొరికాడు. అతన్ని పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు. పోలీసులు అప్రమత్తంగా లేకపోవడంతో నిందితుడు సంతోష్ పరిగెత్తుకుంటూ పారిపోయాడు. పోలీసులు స్కూటీపై వెంబడించిన ఆచూకీ దొరకలేదు. గత 26 రోజులుగా పోలీసులు నిందితుడు నూతపల్లి సంతోష్ కోసం వెతుకుతూనే ఉన్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని సోమారిపేట్ గ్రామంలోని మాజీ ఎంపీటీసీ మరెపు లక్ష్మి నారాయణ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బుధవారం పరామర్శించారు. మీ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, మాజీ రైతుబంధు కన్వీనర్ భూక్యా నర్సింలు, గజ్యా నాయక్ తండా మాజీ సర్పంచ్ హంజి నాయక్, మాజీ కో అప్షన్ సభ్యుడు అబ్దుల్, ఉప్పసర్పంచ్ తౌకల కిషన్, మల్లేష్, శ్రీనివాస్, దేవరాజు, రాజేశ్వర్, హేమ్లా నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎజాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చికిత్స కోసం మూడున్నర లక్షల రూపాయల ఎల్ వోసి.చెక్కును అందజేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని పురుషోత్తపట్నం కి చెందిన దేవిరెడ్డి హనుమంతరావు కు ముందస్తు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండి 3,50,000 రూపాయల ఎల్.వోసి.ను మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోగుల్ని పట్టించుకోకుండా, సిఎంఆర్ఎఫ్.ని నిలిపేసి పేద ప్రజల మరణానికి కారణం అయ్యింది, కానీ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఆలా జరగకూడదు అని సీఎంఆర్ఎఫ్ నిధుల్ని ప్రజలకు అందిస్తూ, వైద్యం చేయించుకోలేని వారికి ముందుగా ఎల్ వో సి.ఇచ్చి వారి వైద్యానికి సహాయం చేసి కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది అని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, దేవిరెడ్డి లక్ష్మి నారాయణ, బైరా శ్రీనివాసరావు, తోట పద్మావతి, పోతుల బాలాజీ, తదితరుల పాల్గొన్నారు...

## ముటుకులలో అనుమానస్పదంగా మృతదేహం



**పుల్లల చెరువు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో దాబా వద్ద బుధవారం శతకోడు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వాసి మాకం నాసరయ్య 45 . %శీ/శీ% నరసయ్య. మృతదేహం ముటుకుల గ్రామంలోని డాబా పక్కనే ఉన్న బ్రిడ్జి కింద కనపడటంతో స్థానికులు భయ ప్రాంతానికి గురై వెంటనే పలు ప్రజలకు సమాచారం అందిగా వారిలో కొంతమందికి మృతుడి కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వగా మృతుడి దగ్గరికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి శతకోడు గ్రామానికి చెందిన ఎస్సీ వాసి మకాం నాసరయ్యగా గుర్తించారు. చనిపోయే ముందు రాత్రి మృతుడు మద్యం సేవించి బ్రిడ్జి మీద కూర్చొని మద్యం మత్తులో నీటిలో పడి చనిపోయినట్టు స్థానికులు వివరించారు. ఉదయం 11 గంటలకి మృతదేహం గురించి వివరాలు వచ్చిన ఇప్పటికీ పోలీస్ కంప్లైంట్ ఇవ్వలేదంటూ పోలీస్ సిబ్బంది తెలియజేశారు.

## రాజారమేష్ ని పరామర్శించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.మక్కెన....



**చిలకలూరిపేట నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జనసేనపార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజారమేష్ తండ్రి నాగేశ్వరరావు మరణించారు. నరసరావుపేట ఎంపీ, టీడీపీ పార్లమెంట్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు పండరీపురములో నివాసముంటున్నా రాజారమేష్ ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీ లావుతో పాటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు పరామర్శించారు.

## శివాలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు పాల్గొన్న టిడిపి నాయకులు



**యర్రగొండపాలెం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు పాల్గొని శివుని ఆశీస్సులు తీసుకున్నారు. ముందుగా పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున ఆధ్వర్యంలో కోనేరు వద్ద మహిళలతో కలిసి కర్పూర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్వాలా తోరణం వెలిగించిన అనంతరం శివ పార్వతి దేవీ వార్ల రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గిరి ప్రదర్శనకు వెళుతూ అదుపుతప్పి ఆటో బోల్తా పలువురికి గాయాలు

పరామర్శించిన జనసేన నాయకులు సూర్య చంద్ర



**నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చెర్లోపాలెం పంచాయతీ శివారు పార్వతీపురం గ్రామం నుండి బుధవారం ఉదయంనే అన్నవరంలో జరుగు గిరి ప్రదర్శనకు పదిమంది ఆటోలో బయలుదేరి తేటగుంట సమీపంలో ఎదురుగా వస్తున్న కుక్కను ఆటో తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటోల గల ప్రయాణికులకు గాయాలు ఏర్పడడం వల్ల హైవేలో గల 108 వాహనంలో తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజానవీర సూర్యచంద్ర వెనివెంటనే నాతవరం జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ ని తీసుకొని తుని ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయాలతో ఉన్న వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని సూపర్డెంట్ మరియు వైద్యులను అడగగా వారు వైద్యం అందించి ప్రస్తుతము ప్రమాదకరంగా ఉన్న వ్యక్తులను కాకినాడ రిఫర్ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ గవిరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా శాంతికి భంగం కలిగించితే చట్ట ప్రకారం చర్యలు తప్పవు:ఎస్ఐ రామకృష్ణ





**బెల్లంపల్లి నవంబర్ 05(అఖండ భూమి న్యూస్ ):** మంచిర్యాల జిల్లా గత 9 వ మాసంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా రాత్రి సుమారు 11:30 సమయంలో బుధకలాన్ గ్రామంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాల దగ్గర గొడవ జరుగుతున్నది అని డయల్ 100 కాల్ రావడంతో వెంటనే మా పోలీసు సిబ్బంది పీసీ శివశంకర్ అలాగే హెచ్ జీ - శివ కృష్ణ లు బుధాకలాన్ లోని గణేష్ నిమజ్జనం ఉత్సవాలు జరుగు ప్రాంతానికి వెళ్ళి అక్కడ గొడవ పడుతున్న వ్యక్తులను, గొడవ పడొద్దని ఆపుతుండగా ఆ గుంపులో నుండి ఇద్దరు వ్యక్తులు వచ్చి దౌర్జన్యంగా యూనిఫామ్ లో ఉన్న పోలీసు కానిస్టేబుల్ పైన దాడి చేసి, పోలీసు విధులను ఆటంకపరిచినారు. వారిపై వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా పోలీసుల పైన దౌర్జన్యం చేసి విధులను ఆటంకపరిచిన వ్యక్తులు చింతకుంట్ల గణేష్, చింతకుంట్ల మహేష్ బుధకాలన్ గ్రామం అని తెలిసినది. ఇట్టి నేరస్తుల గురించి అప్పటి నుండి గాలిస్తుండగా బుధవారం బుధకాలన్ లోని వారి ఇంటి దగ్గర పట్టుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది. ప్రజా శాంతికి భంగం కల్గించినా, పోలీసుల పైన ఎవరైనా దాడులకి పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తాళ్లగిరిజాల ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు...

## బీబీపేట్ నగరేశ్వర ఆలయంలో ఆకాశదీపం, జ్వాలా తోరణ కార్యక్రమం...






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా బిబిపేట శ్రీ కన్యకా పరమేశ్వరి సహిత శ్రీ నగరేశ్వర దేవాలయంలో బుధవారం ఆకాశదీపం , "జ్వాలాతోరణ" కార్యక్రమం శ్యామ్ సుందర్ శర్మ మ, మనోజ్ పాండే , రమేష్ రాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులతో పాటు వాసవి క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక దీపా లు వెలిగించిన మహిళలు

భక్తులను ఆకట్టుకున్న తీరు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శివరాంమందిరి ఆలయంతో పాటు ,మార్కండేయ శివాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రతి ఏటా కార్తీక్ పౌర్ణమి రోజు వందలాది దీపాలను వెలిగించి ఆలయాన్ని అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది అందులో భాగంగా బుధవారం సాయంత్రం భక్తులు మహిళలు చిన్నలు, పెద్దలు అందరూ వేలాది భక్తులు నువ్వుల నూనెతో దీపాలను వెలిగించి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. దీపాల అలంకరణ భక్తులను యువకులను విశేషంగా ఆకట్టుకుంది కార్తీక దీపాలు చూడడానికి వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఆలయానికి చేరుకున్న పలువురు కార్తీకదీపం వెలిగించిన భక్తులను ఆలయ కమిటీ ప్రతినిధులను ప్రశంసించారు.

## పత్తి పంటకు కనీస మద్దతు ధర పెంపు...






వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ వెల్లడి....

**ఆలేరు నవంబర్ 5.(అఖండభూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులు అందించిన పంటను రూపొందించిన టపాస్ కిసాన్ యాప్ ద్వారా పారదర్శకంగా కొనుగోలు చేసేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం క్వింటాల్ పత్తికి 7,521 రూపాయల కనీసం మద్దతు ధడక ఉండగా ప్రస్తుత సంవత్సరం 8,110 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 589 రూపాయలను పెంచినట్లు చెప్పారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుందని అన్నారు. రైతులు తమ పత్తి పంటను దళారులకు విక్రయించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంపాస్ కిసాన్ యాప్ ద్వారా విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు....

## నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం....



**ఆలేరు నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో బుధవారం నాడు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికీ ఏనాడు పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాలనీవాసుల సమస్యలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సిసి రోడ్డు మంజూరు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుత్తా శమంత సీతారామరెడ్డి, సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, కాంగ్రెస్ నాయకులు కలకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, మెరుగు శ్రీధర్, గడ్డమీది సాయినాథ్, మోతే తిరుపతి, బరిగే శ్రీనివాస్, రంజిత్, నరేష్, మహేష్, శివ, గణేష్, మోరిగాడి రాజయ్య, గట్టు శ్రీను, రాజేందర్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

## దొడ్డవరంలో 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మండలంలో దొడ్డవరం గ్రామంలో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై కిషోర్ వర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మంది వద్ద నుండి 11300 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లైతే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఎస్సై కిషోర్వర్మ హెచ్చరించారు

## గురువారం నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగవాని కార్యక్రమం యధాతధం....



**భువనగిరి నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** ప్రతి గురువారం నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగవాని కార్యక్రమం యధాతధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగులు తమ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు....

## కన్నుల పండువగా పిల్లలమర్రి లో కార్తీక పౌర్ణమి వేడుకలు





**సూర్యాపేట, నవంబర్ 05,(అఖండ బూమి న్యూస్):** శివాలయాలకు పోటెత్తిన భక్తజనం. శ్రీ ఎరకేశ్వర, శ్రీనామేశ్వర స్వామి దేవాలయాల్లో స్వాహాస్థలతో అభిషేకం చేసి పూజలు చేసిన భక్తులు. ప్రత్యేక అలంకరణ లో దర్శనమిచ్చిన పరమశివుడు ఉసిరి, మారేడు చెట్ల కింద కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు శివనామ స్మరణతో మారుమోగుతున్న ఆలయాలు భజనలు, కీర్తనలతో పరవశించిన శివ,అయ్యప్ప,ఆంజనేయ స్వామి దీక్షా స్వాములు

## ఆలయ పవిత్రతను కాపాడాలి....

ఆలయంలో అవినీతికి వ్యతిరేకంగా బిజెపి నిరసన....









**యాదగిరిగుట్ట నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వరుస అవినీతికి వ్యతిరేకంగా బుధవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి సింహద్వారం వరకు 11 జ్యోతులతో పాదయాత్ర నిర్వహించి, అవినీతికి పాల్పడిన అధికారులను కఠినంగా శిక్షించి, అవినీతి పాలన నుండి నరసింహస్వామి కాపాడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పీఎంవికేవై రాష్ట్ర కన్వీనర్, భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్ర ఆలయంలో ఇటీవల బయోటపడుతున్న అవినీతి, అక్రమ వ్యవహారాలు భక్తుల హృదయాలను ఫలించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ సాంప్రదాయాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియలను అంగీకరించమని స్పష్టం చేశారు. అవకతవకలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆలయాన్ని రాజకీయ ప్రయోజనం కోసం ఏమాత్రం ఉపయోగించవద్దని ప్రభుత్వాన్ని, దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఆలయ పరిపాలన గాలికి వదిలేసి ఈవో, డీఈవో, ఏఈఓ స్థాయి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్వామివారిని విదేశాలకు క్రీస్తుకు వెళ్లి ప్రైవేట్ కార్యక్రమాలను నిర్వహించడం, ప్రచారం పేరుతో నెలల తరబడి విదేశాలలో ఉండడాన్ని తప్పుపట్టారు. అగమ శాస్త్రానికి విరుద్ధంగా అర్చకులు అలా విదేశాలకు వెళ్లడం ఏంటని ప్రశ్నించారు. గతంలో దేవాలయ ఉద్యోగస్తుల మీద ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చిన కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇటీవల ఓ ఉన్నత అధికారి లంచంతో పట్టుబడడం దేవస్థాన అధికారుల, అవినీతికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్ లేరా ఎందుకు పూర్తిస్థాయి జీవోను నియమించలేకపోతున్నారని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారుల అవినీతికి హద్దే లేకుండా పోయిందని అన్నారు. దేవాలయ పవిత్రను కాపాడడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు. యాదాద్రి ఆలయ పరిరక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఆలయ పవిత్రత కోసం బిజెపి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆలయ పవిత్రతను కాపాడేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదూరి అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, యాదిరెడ్డి, కార్యదర్శులు కామిటికారి కృష్ణ, కొక్కొండ లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కిర్ రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు మహేశ్వరి సత్యం, జిల్లా నాయకులు చంద్రమౌళి, మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్, తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగసత్యం, మల్లేష్ గౌడ్, లంకలపల్లి శ్రీను, కర్రె లక్ష్మయ్య, బెలిదే అశోక్, బండి మహేష్, బోడో బుచ్చిబాబు, దొమ్మాట నరేష్, సుదగాని శివ, విజయ్, వంశి, శ్రీశైలం, నారాయణ, రమేష్, లక్ష్మయ్య, బూడిద నవీన్, భరత్, అజయ్, దేవా రాజు రెడ్డి, దేవర స్వామి, కర్రె శ్యామ్, కొన్నే ప్రశాంత్, మహేష్, నరేష్, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....


## ఉమా వైద్యనాథేశ్వర స్వామిని దర్శించుకున్న ముద్రగడ గిరిబాబు







**శంఖవరం, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా కిర్లంపూడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ఉమా వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో వైద్యనాథేశ్వర స్వామిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దంపతులు దర్శించుకున్నారు. వైద్యనాథేశ్వర స్వామిని పల్లకిలో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి జ్వాలా తోరణం కార్యక్రమాన్ని గిరిబాబు పల్లకి సేవలో ప్రారంభించారు. గిరిబాబు మాట్లాడుతూ కార్తీక మాసం లో పవిత్ర దినంగా జరుపుకునే పౌర్ణమి రోజున జ్వాలా తోరణం కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను సహకారాన్ని అందించిన ప్రతి అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంలో కిర్లంపూడి గ్రామానికి ప్రత్యేకత ఉందన్నారు. ఉమా వైద్యనాథేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

# చాపలమడుగులు ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సంబరాలు




**పుల్లల చెరువు నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం చాపలమడుగు గ్రామంలో బుధవారం కార్తీక పౌర్ణమి సంబరాలు ఘనంగా నిర్వహించారు చాపలమడుగు గ్రామంలోని పుల్లలచెరువు మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కార్తీక పౌర్ణమి మహోత్సవంలో ఘనంగా పాల్గొన్న భక్తులు దీపారాధనతో కోటి దీపాలు వెలిగించి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా భక్తులు పూజతో ముక్కులు చెల్లించారు. ప్రజల సహకారంతో ఉమామహేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ప్రజలకి ఏ లోటు లేకుండా ఘనంగా విందు భోజనాలు ఏర్పాటు చేశారు. చుట్టుపక్క ప్రాంతాల భక్తులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు చపలమడుగులోని ఉమామహేశ్వర స్వామి భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు సహకారంతో ఉమామహేశ్వర స్వామి దర్శించుకున్న భక్తులు భోజనాలతో పాటు చెంచు నాటకం ఏర్పాటు చేసినట్టు ఆలయ పురోహితుడు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పురోహితుడు నాగరాజు మాట్లాడుతూ. శివ అనే శబ్దం ఎంత గొప్పదో భక్తులకి వివరించారు. శివ అనే శబ్దము చాలా గొప్పది. శివమహాపురాణము శివ శబ్దముతోటే ప్రారంభమయింది. శివ శబ్దమును అమరకోశం వ్యాఖ్యానం చేసింది. అమరకోశము మనకు సాధికారికమయిన గ్రంథము. దానిని అమరసింహుడు అనబడే ఒక జైనుడు రచించాడు. ఆయన అమర కోశముతో పాటు అనేక గ్రంథములను రచించాడు. కానీ శంకర భగవత్పాదులతో వాదమునకు దిగినప్పుడు శంకరుల చేతిలో ఓడిపోయాడు. అపుడు ఆయనకు బాధ కలిగింది. 'నేను శంకరాచార్యుల వారి చేతిలో ఓడిపోయాను - కాబట్టి నేను రచించిన గ్రంథములన్నీ పనికిమాలినవి అయిపోయాయి' అని ఆయన తన గ్రంథములనన్నిటిని తగులబెట్టేశాడు. ఈ విషయం శంకరులకు తెలిసింది. ఆయన బహు కారుణ్య మూర్తి. ఆయన వచ్చి 'ఎంత పనిచేశావయ్యా! గ్రంథములను ఎందుకు తగులబెట్టావు?' అని అడిగారు. అప్పటికి ఇంకా ఒకే ఒక గ్రంథము మిగిలిపోయి ఉంది. అది అమరకోశము. అమరకోశము చాలా గొప్ప గ్రంథము. అది మన సనాతన ధర్మమునకు సంబంధించిన నామముల విషయంలో ఏ పక్షపాతం లేకుండా చక్కగా శృతి ఎలా ప్రతిపాదించిందో, స్మృతులు, పురాణములు ఎలా ప్రతిపాదించాయో తాత్త్వికమయిన విషయములను, నామములకు, అనేకమయిన విషయములకు ఉండే అర్థములను అలా ప్రతిపాదన చేసింది. అమరసింహుని ఆ గ్రంథాన్ని అమరకోశము అని పిలుస్తారు. ఏదయినా ఒక విషయమును ప్రతిపాదన చేసేముందు సాధారణంగా ఒకసారి అమరకోశమును చూస్తూ ఉంటారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల ప్రజలు వేలాది వేలల్లో పాల్గొని కార్తీక పౌర్ణమి నవరాత్రులు పూజలు చేసి దీపారాధన చేసి మొక్కులు తీర్చుకొని ఘనంగా ముగించారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు గొర్లి నాగేశ్వర్రావు మజ్జిగ వితరణ





**శంఖవరం, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** వట్ట మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్. అన్న సామాజిక ఉద్యమ మహాకవి గురజాడ అప్పారావు అన్ని మాటలను విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు నిజం చేస్తున్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ వరవడిలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నిండు పౌర్ణమి బుధవారం శ్రీసత్యదేవుని గిరి ప్రదక్షిణ సందర్భంగా సత్యదేవుని రథం వెంట పాదయాత్రగా వచ్చిన వందలాది మంది భక్తులకు శ్రేష్టమైన మజ్జిగను పంపిణీ చేసారు. శంఖవరం మండలం అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంకు వెళ్ళే ముఖద్వారం సమీపంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రెడ్డి వేయింగ్ బ్రిడ్జి ముందు సత్యదేవుని గిరి ప్రదక్షిణ పాదయాత్రికులకు గొర్లి నాగేశ్వరరావు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ జిల్లా పార్లమెంటరీ కమిటి సభ్యులు గౌతు లక్ష్మి సంయుక్తంగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. భక్తులకు ఈ ఇరువురు నేతలు, గొర్లి నాగేశ్వరరావు స్వయంగా పంపిణీ చేశారు. అల్లం, కరివేపాకు, పచ్చిమిర్చి, కొత్తిమీర, నిమ్మరసం, మంచు గడ్డలు కలిపిన చల్లటి మసాలా మజ్జిగను భక్తులు అందరికీ పిలిచి పిలిచి మరీ అందించారు. ఈ మజ్జిగ శిబిరానికి ముందు కొద్ది దూరంలో దాడిశెట్టి నర్సయ్య శ్రీధనలక్ష్మి జ్యూవెలరీ సంస్థ పులిహోర వితరణ శిబిరంలో పులిహోరను పంపిణీ చేయడం, అక్కడ కనీసం తాగునీటి సదుపాయం లేకపోవడంతో గొర్లి నాగేశ్వరరావు మజ్జిగ శిబిరం మంచి ఉపశమనంగా ఉపయోగపడడంతో ఇక్కడ మజ్జిగను సేవించేందుకు భక్తుల తాకిడి పెరిగింది. సత్య రథం ఈ మజ్జిగ శిబిరాన్ని దాటుకుని వెళ్ళిన మధ్యాహ్నం మూడు గంటల సమయం వరకూ నిరాఘాటంగా శ్రేష్టమైన మజ్జిగను పంపిణీ చేశారు. తొలుత రూ. 30,000 వ్యయంతో ఈ మజ్జిగ శిబిరాన్ని నిర్వహించాలని తలంచి ప్రణాళికాబద్ధంగా 20 మంది సహాయకుల సభ్యుల బృందంతో ఏర్పాటు చేసాక భక్తుల రద్దీకి అనుగుణంగా భక్తుల దిహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యంతో అదనంగా మజ్జిగను పంపిణీ చేయడంతో వ్యయం అంచనాలను మించింది. ఈ కార్యక్రమాల్లో కాకినాడ జిల్లా టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన పార్టీ పార్లమెంటరీ కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు వేల్పుల నరసింహమూర్తి, మండపం జనసేన నాయకులు పోలం వెంకటరత్నం, చాగంటి అప్పారావు, , పరిసిన శివ, రాయి రామకృష్ణ, కలవలపల్లి వెంకటేష్, బొడ్డు అప్పలరాజు, కడిగట్ల పెంటయ్య, వట్టి కోళ్ల దొరబాబు, మరపరెడ్డి హరీష్, పులపర్తి వేణు, మెరక చామవరం అర్జున, వంశీ, ఉత్తరకంచి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## న్యూయార్క్ లోను ఉచిత బస్సు ప్రభావం....

ట్రంప్ కు భారీ షాక్....




**న్యూఢిల్లీ నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో ఉచిత బస్సు పథకం పేరుతో అధికారంలోకి వచ్చిన పార్టీలను మనం చూశాము. కానీ ప్రపంచ పెద్దన్నగా పిలిపించుకునే అమెరికా లోని న్యూయార్కులో సైతం ఉచిత బస్సు ప్రభావం పడింది. దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ కు భారీ షాక్ ఇచ్చారు. న్యూయార్క్ మేయర్ గా జోహార్ మముదాని అమెరికా స్థానిక ఎన్నికల ఫలితాల్లో అమెరికాలోని అధికార రిపబ్లికన్ పార్టీకి షాక్ ఇచ్చాయి. ఈ ఎన్నికల్లో అత్యంత కీలకంగా మారిన న్యూయార్క్ నగరం మేయర్ పదవిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన జోహార్ మమ్ దాని ఎగరేసుకుపోయారు. భారతీయ, ఉగాండా మూలాలు ఉన్న ఆయన ఓటమి కోసం దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగారంటే ఈ ఎన్నిక అధ్యక్షుడికి ఎంత ప్రతిష్టాత్మకంగా మారిందో వేరే చెప్పనక్కర్లేదు. ఎన్నికలకు కొన్ని గంటల ముందు కూడా కమ్యూనిస్టు భావాజాలం కలిగిన మమ్ దాని న్యూయార్క్ మేయర్గా గెలిస్తే నేను కనీస అవసరాలకు సరిపడినంత స్థాయిలోనే నిదుర కేటాయిస్తాను అని ట్రంప్ సామాజిక మాధ్యమాలలో ప్రచురించినప్పటికీ ప్రజలు పట్టించుకోలేదు. అతిపిన్న వయస్సు (34 సంవత్సరాలు) న్యూయార్క్ మేయర్ గా ఎన్నికైన వ్యక్తిగా మమ్దాన్ని రికార్డు సృష్టించారు. సినీ డైరెక్టర్ మీరా నాయర్ కుమారుడే న్యూయార్క్ మేయర్ గా గెలిచిన మమ్ దాని, భారతీయ సినీ డైరెక్టర్ మీరా నాయక్ కుమారుడు కావడం విశేషం. ఉగాండా జాతీయుడైన మహమ్మద్ మమ్ దాని, మీరాకు జన్మించిన సంతానమే జోహ్రాన్, సోషలిస్టు భావాజాలం ఉన్న అతడు నియార్క్ మాజీ గవర్నర్ ఆంద్రు క్యూమ పై విజయం సాధించడం విశేషం. న్యూయార్కులను ఉచిత బస్సు ప్రభావం, మమ్ దాని విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీ బస్సు ప్రయాణాలు. దీంతో పాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని ప్రకటించడం జరిగింది. యూనివర్సల్ చైల్డ్ స్కీం అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్నుపించి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో ఆయన పేర్కొన్నారు. ఆయన ప్రచారాలు నగర ప్రజలను ఆకర్షించాయి. వీటన్నింటికీ మించి దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్నకు ధైర్యంగా ఎదురొడ్డి నిలబడడం విశేషం......

## నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల ద్వారానే ప్రజలను విముక్తి చేస్తాయి




ఏఐకేఎంఎస్....

**రాజపేట నవంబర్ 5. (అఖండభూమి న్యూస్):** భారత దోపిడి పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టి, ప్రజలకు విముక్తి కల్పించేందుకు నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు మాత్రమే కృషి చేస్తాయని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని సోమవారం, లక్ష్మక్క పల్లి, రాజపేట మండల కేంద్రాలలో జరిగిన అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రేగు శ్రీశైలం, బొమ్మకంటి శ్రీనివాస్, గిరిరాజు బిక్షపతిలు వేరువేరుగా పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐదు దశాబ్దాలకు పైగా దేశంలో కమ్యూనిస్టు విప్లవకారులు భూమికోసం, భుక్తి కోసం తమ ప్రాణాలకు తెగించి, అనేక త్యాగాలు చేస్తూ, రాజ్యంచే తీవ్ర చిత్రహింసలకు గురై, జైల్లో మగ్గుతూ అనేక అవరోధాలు, ప్రతికూల పరిస్థితులలో కూడా ప్రజలే ప్రాణంగా విరచితంగా పోరాడిన చారు ముజుందార్, ఖాన్ సైన్యాల్, కోల్ల వెంకయ్య, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, పొట్ల రామ నరసయ్య, చంద్ర పుల్లారెడ్డి, నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర ప్రసాద్ లాంటి వేలాది మంది వీరులు రక్తం చిందించారని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మించిన పోరాటాల వలన ప్రజలు లక్షల ఎకరాల పంట భూములను స్వాధీనం చేసుకొని నేటికీ సాగు చేసుకుంటున్నారని చెప్పారు. నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాలే అన్ని వర్గాల ప్రజల బాధలను పరిష్కరిస్తాయని స్పష్టం చేశారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా పోరాటాల అణచివేత విధానాలను ఈ సందర్భంగా ఆయన తప్పుపట్టారు. ఎర్రజెండాను లేకుండా చేస్తామని ప్రగల్బాలు పలికిన అనేకమంది చరిత్ర కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు. వారి కోవలోనే నేటి నరేంద్ర మోడీ, అమిత్ షా ల ప్రభుత్వం ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని జోష్యం చెప్పారు. అమరవీరుల ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు ప్రజలను చైతన్యవంతం చేసి, పాలక ప్రభుత్వాలను గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు చీరబోయిన కొమురయ్య, మామిడాల బాల మల్లేష్, గుజ్జుల కృష్ణారెడ్డి, ఎమ్మ బాలరాజు, దొంతి పుష్ప, బిక్షపతి, దయ్యాల సిద్ధులు, బొద్దుల మహేందర్, ఎర్రగోకుల రంజిత్, మేక ఉపేందర్, జూకంటి చంద్రయ్య, పుప్పాల మల్లయ్య, కోయ బాబు, బండి సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు....

## దసరా, దీపావళి వేడుకల స్థల పరిశీలన చేసిన క్యామ....





**భువనగిరి నవంబర్ 5.(అఖండభూమి న్యూస్):** కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే దసరా, దీపావళి సమ్మేళనం స్థల పరిశీలనను బుధవారం నాడు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం కురుమ సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ స్వర్ణగిరి పుణ్యక్షేత్రం సమీపంలో ప్రతి యేటా నిర్వహించే దసరా దీపావళి సమ్మేళనం కార్యక్రమం... ఈ సంవత్సరం స్వర్ణగిరి ఆవరణలో చేయడానికి రాష్ట్ర కురుమ సంఘం నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాజీ కురువ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర కురుమ సంఘం ఆద్వర్యంలోప్రతి సంవత్సరం నిర్వహించే దసరా, దీపావళి పండుగల సమ్మేళన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయ సమీపంలో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# డప్పు కళాకారులకు పెన్షన్ ఆన్లైన్ విడుదల చేయాలి...

సమస్యలు పరిష్కరించాలి.

ఏపీడీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు

జిల్లా కార్యదర్శి బి కరుణాకర్.

**వెల్దుర్తి,నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ ను వెంటనే విడుదల చేయాలని, డప్పు కళాకారుల పెన్షన్ 4వేల నుండి 7వేలకు పెంచాలని, పెన్షన్ వయసును 45 సంవత్సరాలకు తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్ లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని సిఐటియు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పు కళాకారుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి కరుణాకర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తి చేసుకున్నా నేటికి డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ ను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పెన్షన్ ఆన్లైన్ ను విడుదల చేయాలన్నారు. తరతరాలుగా అంటరానితనాన్ని అవమానాన్ని భరిస్తూ సమాజమంతటికి ఉపయోగపడే సాంప్రదాయకళ గా ఉన్న డప్పు కళ పెన్షన్ ను 7 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. మూడు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని, అర్హులైన ప్రతి డప్పు కళాకారునికి డప్పు గజ్జలు డ్రస్సు ప్రభుత్వమే ఇవ్వాలని, ఆరోగ్య భీమా వర్తింపజేయాలని, బస్సు ప్రయాణాల్లో రాయతీలు కల్పించాలని డిమాండ్ చేశారు. డప్పు కళాకారుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 27న ఎమ్మిగనూరులో డప్పు కళాకారుల జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వెల్దుర్తి మండలంలో ఉన్న ప్రతి గ్రామంలోని డప్పు కళా కారుల తో పాటు జిల్లాలోని అన్ని మండలాల నుంచి డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.






**ఏపీ డప్పు కళాకారుల సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక**

సమావేశ అనంతరం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా నాగరాజు, మండల అధ్యక్షులుగా రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శిగా రత్నపల్లె మధు, ఉపాధ్యక్షులుగా బోయినపల్లి తిరుపాలు, నరసాపురం లక్ష్మన్న, సర్ప రాజాపురం పెద్ద మద్దయ్య, మండల సహాయ కార్యదర్శులుగా ఎల్ బండ బలరాముడు, నర్సాపురం స్వాములు, బోయినపల్లి నారాయణ, రత్నపల్లి రాజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాజు, కాటికాపర్ల సంఘం మండల నాయకులు సుంకన్న పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి మరో 25 మంది డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# రామల్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వెల్దుర్తి 2 హెచ్ డబ్ల్యు సి విలేజ్ లో టిబి ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సైడ్ క్యాంపెయిన్

**వెల్దుర్తి నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** మండల పరిధిలోని రామలకోట గ్రామంలో హెచ్ డబ్ల్యు సి విలేజ్ లో టిబి ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సైడ్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ భువన తేజ అధ్యక్షతన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ ముక్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగింది. టీబీ ముక్తా భారత్ అభియాన్ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న టీబీ ముక్తా అభియాన్ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,రాత్రి పూట చెమటలు,బరువు తగ్గిపోవడం,60 ఏళ్ళు పైబడిన వారు,పొగ త్రాగువారు, మద్యం సేవించు వారు, పౌష్టిక ఆహార ఆహార లోపం ఉన్న వారికి అందరికి టీబీ గళ్ళ పరీక్షలు మరియు ఎక్షరేలు చేయించాలన్నారు. ఇందులో భాగంగా నిక్షయ్ శిబిరలు ఏర్పాటు చేసి జన భగీదారి లో భాగంగా గ్రామంలోని ప్రజలకు టీబీ గురించి తెలియచేసి,టీబీ వ్యాధి గురించి ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలని, వీటితో పాటు ఎవరైనా నిరుపేద టీబీ రోగులకు గ్రామ స్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు. టిబి వ్యాధిని జయించిన వారితో వారి అనుభవలను ప్రజలతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మోహన్, ఎం ఎల్ హెచ్ పి హసీనా బీ, టీబి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం శోభారాణి ,సంచార చికిత్స స్టాఫ్ వెంకటేష్,బాష ఆశలు లలితమ్మ, అనిత,విజయమ్మ, సులోచన, పాల్గొనడం జరిగింది .




# ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

**మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:**

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

**పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:**

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

**కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ**

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

**అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:**

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీూ% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:**


జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

# శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంట స్టోర్ వెనుక భాగంలో ఇరిగేషన్ శాఖ రెండుకోటర్స్ నేలమట్టం కోటి రూపాయలకు బేరం





**శ్రీశైలం నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** సాహసం చేయరా నరుడా అధికార పార్టీ అండ దండలతో గవర్నమెంట్ కోటర్స్ పడగొట్టరా పడగొట్టి కోటి రూపాయలకు బేరం పెట్టుకోరా ఇలా ఈ వ్యక్తి చేస్తుంటే అధికార పార్టీ గుర్తించదా ఇతన్ని ఇతనేమో అందరి మీద చాడీలు చెప్పడానికి రెడీగా ఉంటారు మరి ఇతని పైన అధికార పార్టీ చర్యలు ఎందుకు చేపట్టరు ఇతని దూరంగా పెట్టిన మరి దగ్గరికి వచ్చి అందరిని నేనున్నానని చెప్పి ఉద్దేశం తీసుకుంటున్నాడు మరి ఇతను ఎందుకు కోటర్స్ ఎందుకు కూలలగొట్టాడు ఆకోటర్స్ కోటి రూపాయలకు బేరం ఎందుకు పెట్టాడు అది అధికార పార్టీ ఎందుకు తెలుసుకోదు మరి ఇతనికి ఎనకాల ఉండి నడిపించే వ్యక్తి ఎవరు? ఎందుకు నడిపిస్తున్నారు మరి ప్రజలకు ఏమి చేస్తారు మరి ఇతను ఏం చేస్తున్నాడు ఇతను అనేక సందర్భాల్లో అనేక అవతారాలు ఎత్తుతాడని ప్రజల్లో అందరికీ అవగాహన ఉంది ఆ రూములకి కలప ఇంచుమించు 10 లక్షల ప్రాపర్టీ కలప ఎక్కడికి వెళ్ళింది ఆ కలప ఎక్కడ అమ్మాడు ఆ కలప అతని ఇంట్లో చూపించాలిపార్టీ ఎలా ఇతని నమ్ముతుందో అర్థం కావట్లేదు. మరి పార్టీ నాయకులకు ఇతను ఏమైనా పర్సంటేజ్ ఇస్తున్నాడా ?అది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇతనికి ఆ అర్హత ఎలా వచ్చింది? ఎవరు ఇతనికి ఆ అర్హత ఇచ్చారు ఎందుకు ఇతనికి వ్యవస్థ ఆసన్నమైంది ఇతని పరిస్థితి ఏంటి ఇతని ఏమైనా పార్టీకి సపోర్ట్ చేసి కొంతమంది వ్యక్తులను ఏమైనా పార్టీలో కలపగలడా ఇతని వ్యవస్థ అందరికీ తెలిసిందే ఎవరైనా చేస్తే ఇతను సహించే వ్యక్తి కాదు మరి ఇతని పరిస్థితి ఏంటి? పార్టీ ఎలా ఇతని సంబోధన చేస్తుంది ఇతను కోటి రూపాయలు బేరం ఎలా పెడుతున్నాడు వ్యక్తి అయిపోవడానికి చూస్తున్నాడు ఆ వ్యక్తిని గవర్నమెంట్ పరిధిలో ఇతనికి చుక్కలు చూపించే పరిస్థితి అయితే ఉంటుంది ఏ వ్యక్తి ఆ కోటర్స్ కొన్న ఒప్పుకునే పరిస్థితి లేదు అంటూ కొంతమంది ప్రజాసంఘాల నాయకులు ఈ విషయం తెలియజేయడం జరిగింది రెండు కోటర్స్ ఎవరు కొనవద్దని ప్రజలు వేడుకుంటున్నారు ఈరోజు ఆ కోటర్స్ అమ్మేసి అతను ఊర్లో నుంచి వెళ్ళిపోతాడు అతను టిడిపి కి సంబంధించిన వ్యక్తి కాదని కొంతమంది టిడిపి నాయకులు తెలపడం జరుగుతుంది ఆ కోటర్ల కోసమే ఈ వ్యక్తి టిడిపిలో ఒక ముఖ్య నాయకులతో అలై మలై వేసుకుని తిరుగుతున్నాడని ప్రజలు వాపోతున్నారు ఇతనికో న్యాయం మాకు న్యాయం అనే ఆలోచనలు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించుకోవడం జరుగుతుందని ఇతని సామర్థ్యాలు ఓ టిడిపి ప్రముఖుడు ఇతని వైపు ఉన్నాడని ఉద్దేశంతో ఏదైనా చేస్తాడు ఏమైనా నేను చేయవచ్చు అనే ఉద్దేశం ఇతకిఉంది ఇతను టిడిపి కి సంబంధించిన వ్యక్తి అయితే పార్టీ పేరు చెప్పి ఎన్నో దందాలు చేశాడని ఆరోపణలు అయితే ఉన్నాయి మరి పార్టీ ఇతన్ని భుజాలపై ఎందుకు మోస్తుందో అది అర్థం కావడం లేదని ప్రజలు వాపోవడమైతే జరుగుతుంది దీన్ని సదరు ఎమ్మెల్యే గుర్తించగలరని ఇతని లాబింగ్లకు ఎవరు మోసపోవద్దని ఎమ్మెల్యేకి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇది సదరు ఎమ్మెల్యే కచ్చితంగా తెలుసుకోవాలి ఆ రెండు కోటర్స్ కలప ఏమైందో ఎవరికీ ఇప్పటికీ తెలియదు సదరు వ్యక్తికి పార్టీకి సంబంధించిన కీలకమైన వ్యక్తి సపోర్ట్ ఏంటో ఎవరికి అర్థం కావడం లేదు అని ప్రజలు అయితే వాపోడం జరుగుతుంది ఇది గమనించి ఎమ్మెల్యే కచ్చితంగా ఈ వ్యక్తిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వాపోతున్నారు.



## ప్రజల మన్ననలు పొందుతున్న నూతన ఎస్సై

**వెల్దుర్తి, నవంబర్ ఐదు ( అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలానికి ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎం. నరేష్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. నూతన ఎస్సైగా ప్రజలకు చేరువవుతూ, గ్రామాల సమస్యలను తెలుసుకుంటూ, శాంతి భద్రతల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తున్న నరేష్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖాదర్ బాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ ం "ప్రజలతో అనుసంధానం పెంచుకుంటూ, శాంతి భద్రతలను కాపాడడంలో ఎస్సై నరేష్ విశేష కృషి చేస్తున్నారు. ఇలాంటి అధికారిని వెల్దుర్తి ప్రజలు పొందడం అదృష్టం" అని అన్నారు. తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేషు, అల్లుంగుండు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో ఒకరు ఆవేదనతో మరొకరు బలవన్మరణం





**క్రిష్ణగిరి నవంబర్ ఐదు ( అఖండ భూమి న్యూస్):** అప్పుల బాధ తాళలేక ఒకరు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా అనారోగ్యంతో పాటు కుటుంబ సమస్యలతో మరొక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం క్రిష్ణగిరి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఎరుకల చెరువు గ్రామానికి చెందిన కురువ వెంకట రాముడు (46) అనే రైతు పేడ రంగు నీళ్లు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అధిక వర్షాలతో పాటు పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పంటల సాగు కోసం తెచ్చిన 6 లక్షల అప్పు ఎలా తీర్చాలో అని తనలో తాను మదనపడుతూ ఈనెల 3వ తేదీన ఇంట్లో ఉన్న పేడ రంగు నీళ్లు తాగి వాంతులు చేసుకోగా కుటుంబ సభ్యులు ఏమైంది అని ప్రశ్నించారు. తాను చనిపోయేందుకు పేడా రంగు నీళ్లు తాగానని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు హుటాహుటిన చికిత్స నిమిత్తం క్రిష్ణగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించారు. మరుసటి దినం మళ్లీ ఆరోగ్యం క్షమించడంతో కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతి చెందాడు. మృతుడి తండ్రి కురువ వీరాంజనేయులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా తొగర్చేడు గ్రామానికి చెందిన బోయ బజారి (66)అనే వ్యక్తి ఆరోగ్యం క్షమించి కంటి చూపు మందగించడంతో పాటు తన కుమారులు వైకాపా నేత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కడప సెంట్రల్ జైలులో ఉండడంతో తనను చూసుకునేవారు ఎవరు లేరని మనోవేదన పడుతూ తన ఇంటికి ఎదురుగా ఉన్న పశువుల పాకలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య వెంకట లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి. కృష్ణమూర్తి తెలిపారు.

## వంశిని కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

-వంశీని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలి.

-వంశి నా భార్య స్వాతి కుట్ర ఫన్నీ దాడి చేశారు.




**పత్తికొండ నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** తనపై దాడి చేసిన వంశీని కాపాడేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని వెంటనే వంశీని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలని బాధితుడు పులికొండ గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. వివరాల్లోకి వెళితే పత్తికొండ పట్టణానికి చెందిన గొల్ల పులికొండ టీవీ మెకానిక్ గా పనిచేస్తున్న జీవనం సాగిస్తున్నారు. అయితే పులికొండ భార్య స్వాతి పత్తికొండ పట్టణానికి చెందిన వంశీ అనే యువకుడితో అక్రమ సంబంధం పెట్టుకుని గత ఐదు సంవత్సరాలుగా తనను ఇద్దరు కలిసి హింసిస్తున్నారని, తనతో కలిసి ఉండలేక సంవత్సరం నుండి దూరంగా ఉంటున్నామని తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం నా పేరు మీద ఉన్న ఇల్లు నా భార్య స్వతి పై పేరుమీద రాయించాలని డిమాండ్ చేసిందని తాను ఒప్పుకోకపోవడంతో తన ప్రియుడితో కలిసి నన్ను అంత మోదించి ఇల్లు స్వాధీనం చేసుకోవాలని ఉద్దేశంతోనే సోమవారం రాత్రి వంశి అనే యువకుడు తనపై ఇనుప రాడ్డుతో దాడి చేసి చంపడానికి ప్రయత్నించాడని స్థానికులు అడ్డుకోవడంతో ప్రాణాలతో బయటపడ్డానని తెలిపాడు. తనను చంపాలనే కుట్రతో తనపై దాడి చేశాడని ఈ దాడిలో నా తలకు14 కుట్లు పడ్డాయని తెలిపారు. తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కు వెళ్లి నన్ను చంపేందుకు కుట్రపన్ని దాడి చేశారని కంప్లైంట్ ఇస్తే, పోలీసులు వేరే సెక్షన్లు పెట్టి కేసు నిరు కారుస్తున్నారని వంశీకి పోలీస్ స్టేషన్లో పనిచేసే ఒక కానిస్టేబుల్ కాపాడుతున్నాడని పులికొండ తెలిపారు. ఇప్పటికైనా తనపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు.

## ప్రైవేట్ ట్రావెల్స్‌పై పోలీసులు ఆకస్మిక తనిఖీలు

యజమానులకు హెచ్చరికలు

డ్రైవర్ల భద్రతా ప్రమాణాలు, ఎగ్జిట్ డోర్లు, ఫైర్ కంట్రోల్ పరికరాలు పరిశీలన











**క్రిష్ణగిరి, నవంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** క్రిష్ణగిరి ఎస్సై జి.కృష్ణమూర్తి తన సిబ్బందితో కలిసి నిన్న రాత్రి పై అధికారుల ఆదేశాల మేరకు అమకుతాడు టోల్‌గేట్ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా డ్రైవర్లు మరియు ప్యాసింజర్ల భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ఎగ్జిట్ డోర్లు, లగేజ్ క్యారియర్‌లలో అనుమానాస్పద వస్తువులు లేదా పేలుడు పదార్థాలు ఉన్నాయా అనే దానిపై విపులంగా పరిశీలన జరిపారు. ఫైర్‌ను నియంత్రించడానికి అవసరమైన పరికరాలు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లకు సురక్షిత ప్రయాణం కోసం తగు సూచనలు అందజేసిన ఎస్సై గారు, నియమ నిబంధనలు ఉల్లంఘించిన బస్సు యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రయాణికుల ప్రాణ భద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ విఘాతం కలగకుండా చూడాలని ఆయన సూచించారు.

## అయ్యప్ప స్వాముల అన్నదానానికి విరాళం....





**వెల్దుర్తి నవంబర్ 5 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి లోని జర్నలిస్టు కాలనీలో వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి మండలంలోని బోయినపల్లి గ్రామ నాయకులు నర్సింగ్ అశోక్ రెడ్డి దంపతులు రూ. 5000 రూపాయల విరాళం అందించారు. బుధవారం కావడంతో అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు. అనంతరం మెట్ల పూజ కార్యక్రమాన్ని చేపట్టారు పడి వెలిగించి పాటలు పాడుతూ స్వామివారికి ప్రత్యేకంగా హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం ఇవ్వడానికి వచ్చిన దంపతులకు ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీధర్ శర్మ ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అలాగే అభిషేకానికి వెల్దుర్తి పట్టణానికి చెందిన శ్రీరామమూర్తి సీతమ్మ వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపీనాథ నాయుడు, మధు, చిరంజీవి, వెల్దుర్తి గ్రామ నాయకులు వెంకట నాయుడు, అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559